CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.




## ఓటు నమోదుకు 5న చివరి అవకాశం

### ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటించనున్న ఇసి

హైదరాబాద్, : సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి మరో మూడు రోజులే గడువు మిగిలింది. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటుహక్కు లేనివారు తమ ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 5వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవడానికి ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణలో దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం లభించనున్నది. ఓటరు చిరునామా మార్పు, వివరాలను సరిచేసుకోవడం, చనిపోయిన వారు, నివాసం మారిన వారి ఓట్లను తొలగించేందుకు వెసులుబాటు ఉన్న ది. అందిన దరఖాస్తులపై ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 22 వరకు విచారణ చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. ఆఫ్‌లైన్ ద్వారా తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని పేర్కొన్నది.



## కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్

# దోబూచులాట

2వ పేజీలో...

### మాజీ సిఎం కెసిఆర్‌ను రక్షించే పనిలో రేవంత్ రెడ్డి
### సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్న
### నిజాయితీ ఉంటే సిబిఐ విచారణకు లేఖ రాయాలి
### మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి నేత కిషన్ రెడ్డి

హైదరాబాద్, : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల అనేక సార్లు ప్రస్తావించిన నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వంపై విచారణ కోరుతూ కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ ఎందుకు రాయటం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ లేఖ రాస్తే.. 48 గంటల్లో కేంద్రం సీబీఐ విచారణ చేపడుతోందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటి కాదంటే.. సీబీఐ విచారణ కోరాలన్నారు. న్యాయ విచారణ పేరుతో కేసీఆర్‌కు మేలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలంగాణ బీజేపీ చీఫ్ విమర్శించారు. ప్రధానంగా రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. లక్షకోట్ల రూపాయల అవినీతి ప్రాజెక్టు విషయంలో ఎందుకు సీబీఐ విచారణకు కోరడం లేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ కుంగిందన్నారు.



## నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

### లేట్ ఫీజురూ.2,500తో చెల్లించేందుకు లాస్ట్ ఛాన్స్
### మరో 32 పరీక్షా కేంద్రాల పెంపు

హైదరాబాద్, : తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు గడువు జనవరి 3తో ముగియనుంది. ఆలస్య రుసుము రూ.2,500తో ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. ఇప్పటివరకు ఫీజు చెల్లించని విద్యార్థులు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కొన్ని కోర్సుల్లో కలిపి 10.59 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఫీజు చెల్లింపు గడువు ముగిసేనాటికి 9.77 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. ఇంకా 82 వేల మంది విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో మరోసారి ఫీజు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు అవకాశం ఇచ్చింది. ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ. 210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ. 710 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 10,59,233 మంది విద్యార్థులు వివిధ కాలేజీల్లో అడ్మిషన్లను పొందారు.

2వ పేజీలో...

## కేరళలో సత్తా చాటేందుకు బిజెపి యత్నం



### నేడు త్రిసూర్‌లో మహిళాసభలో మోడీ ప్రసంగం

తిరువనంతపురం, : కేరళలో వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరికొంతమంది జాతీయ నేతలు కేరళలో పర్యటించి ప్రజలతో మమేకమవుతారని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఇటీవల తెలిపింది ఈ క్రమంలో .రానున్న లోక్ సభ ఎన్నికల సమరానికి ప్రధాని మోడీ సన్నద్ధమవుతున్నారు.

2వ పేజీలో...



## ఎపిలో కాంగ్రెస్ కు జవజీవాలు కల్పించే

# యత్నం

### కాంగ్రెస్ పార్టీలో విలీనం కానున్న షర్మిల పార్టీ
### పార్టీ అగ్రనేతలతో 4న సమావేశం కానున్న షర్మిల
### వారి సమక్షంలో ప్రకటన చేయనున్నట్లు సమాచారం
### వైఎస్సార్‌టిపి సమావేశంలో నేతలకు స్పష్టత
### నేటి సాయంత్రం ఢిల్లీ వెల్లనున్నట్లు వెల్లడి

హైదరాబాద్, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా వైఎస్ షర్మిల పార్టీ విలీనానికి సంబంధించి వస్తున్న వార్తలపై మంగళవారం ఒక స్పష్టత వచ్చింది. తాజాగా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జరిగిన వైఎస్ఆర్‌టీపీ భేటీలో వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్న షర్మిల పార్టీ నేతలకు స్పష్టం చేశారు. లోటస్ పాండ్ లో జరిగిన సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల ఒకటి రెండు రోజుల్లో అన్ని విషయాలు చెబుతానన్నారు. ఇక ఏపి పీసీసీ అధ్యక్ష పదవి ఇస్తామని అడిగార ని దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. ఏఐసిసి జనరల్ సెక్రటరీ పదవి హామీ ఇచ్చారన్నారు. ఈ క్రమంలో వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలతో ఆమె భేటీ కానున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక సమక్షంలో షర్మిల హస్తం పార్టీలో ఈ నెల 4న గురువారం చేరనున్నట్లు సమాచారం. ఆమెతో పాటు 40 మంది నేతలు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం అందుబాటులోని పార్టీ ముఖ్య నేతలతో షర్మిల సమావేశం అయ్యారు. పార్టీ విలీనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు రోజులు ఓపిక పడితే అన్ని విషయాలపైనా క్లారిటీ వస్తుందని షర్మిల చెప్పారు. కాగా, గురువారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా షర్మిల ఇడుపులపాయకు బయలుదేరనున్నారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ పత్రికను సాయంత్రం వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉంచి నివాళి అర్పించనున్నారు.

2వ పేజీలో...



## పార్లమెంట్ ఎన్నికలపై

# బిఆర్ఎస్ దృష్టి

### నేటినుంచి పార్టీ నేతలతో కెటిఆర్ సమీక్ష
### వచ్చే లోక్‌సభలో గెలుపే లక్ష్యంగా భేటీలు

హైదరాబాద్, : తెలంగాణ ఎన్నికలలో పరాభవంతో డీలా పడిపోయిన బీఆర్ఎస్ నేతలు, శ్రేణులను వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం సమాయత్తం చేయడంపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఇందు కోసం కసరత్తు ప్రారంభించారు. కసరత్తులో భాగంగా కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ శాసనసభ్యులు, ముఖ్యనేతలతో వరుస భేటీలకు రెడీ అయ్యారు. బుధవారం నుంచి వరుస భేటీలతో పార్లమెంట్ ఎన్నికలకు నేతలను సన్నద్ధం చేయబోతున్నారు. ఈ భేటీలలో లోక్ సభ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించి నేతలకు, క్యాడర్ కు దిశా నిర్దేశర చేయనున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు కేటాయించడం వల్లనే భంగపాటుకు గురయ్యామన్న అంచనాల నేపథ్యంలో కేటీఆర్ ప్రధానంగా లోక్ సభ అభ్యర్థుల మార్పుపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు ఇవ్వకుండా ఉంటే మరిన్ని స్థానాలలో బీఆర్ఎస్ విజయం సాధించి అధికారపగ్గాలను అందుకుని ఉండేదన్న భావనలో ఉన్న పార్టీ అధినాయత్వం, అటువంటి పొరపాటు లోక్ సభ ఎన్నికలలో జరగకుండా పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలన్న నిశ్చయయంతో ఉంది. ఇటీవలి ఎన్నికల్లో గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు ప్రజలలో గట్టి పట్టు ఉందని రుజువు కావడంతో ఇక్కడ ఉన్న రెండు పార్లమెంటు స్థానాలలోనూ అభ్యర్థులను రంగంలోకి దింపాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి స్థానాల నుంచి పార్టీ ఎవరిని పార్టీ బరిలోకి దింపనున్నదన్న దానిపై పార్టీలో ఆసక్తి వ్యక్తం అవుతోంది. ఈ రెండు లోక్‌సభ స్థానాల పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించింది.



## రేవంత్ ను కలవరపెడుతున్న

# పార్లమెంట్ ఎన్నికలు

హైదరాబాద్, : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలో రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌పై పార్టీలు కన్నేశాయి. అయితే రానున్న సార్వత్రిక ఎన్నికలు సీఎం రేవంత్‌రెడ్డికి పరీక్షగా మారనున్నాయా..? మోదీ మానియాలో బీజేపీ దూకుడు అడ్డుకోవడం రేవంత్‌కు సవాల్‌గా మారనుందా..? అసెంబ్లీ ఎన్నికల ఓటమికి రివేంజ్ కోసం ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్‌కు.. రేవంత్ ఎలా చెక్ పెట్టనున్నారు.. ఇప్పుడిదే తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణలో కొత్త సర్కార్ కొలువుదీరి? 20 రోజులు దాటింది. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూనే.. అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టాలెక్కించేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

2వ పేజీలో...



2వ పేజీలో...

## పెట్రోల్, డీజిల్‌కు పోటెత్తిన వాహనాలు..

### హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!

వరలో 8,99,041 మంది విద్యార్థులు నిర్ణీత గడువులోపు పరీక్ష ఫీజులు చెల్లించారు. మరో 61,005 మంది విద్యార్థులు రూ.100 ఫైన్‌తో, 8,638 మంది విద్యార్థులు రూ.500ల ÷న్‌తో, 5,212 మంది విద్యార్థులు రూ.1000 ÷న్‌తో, 3,144 మంది విద్యార్థులు రూ.2000 ÷న్‌తో చెల్లించారు. ఇప్పటి వరకు మొత్తంగా 9,77,040 మంది విద్యార్థులు మార్చి -2024 పరీక్ష ఫీజులను చెల్లించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్ బోర్డు డిసెంబరు 28న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 17న ఎథిక్స్ / హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 19న ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు, ఒకేషనల్ పరీక్షలు కూడా ఫిబ్రవరి 28న ప్రారంభంకాన్నాయి. ఇంటర్ ఫస్టియర్ ఒకేషనల్ ఈసారి 30 వెలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఈ ఏడాది మొత్తం 10,59,233 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 1నుంచి 15 వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది తొలిసారిగా ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌ను నిర్వహించనున్నారు. ఈ ప్రాక్టికల్స్‌ను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ థియరీ పరీక్షకు 80 మార్కులకు ఉండనుండగా.. ప్రాక్టికల్ పరీక్షకు 20 మార్కులు ఉండనున్నాయి.

దూకుడు పెంచింది. దేశంలో మోదీ మానియాతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తోంది. తాజాగా తెలంగాణలో పర్యటించిన అమిత్ షా.. రాష్ట్ర బీజేపీ నేతలకు 10 సీట్లు గెలవాల్సిందేనని టార్గెట్ ఫిక్స్ చేశారు. హైకమాండ్ టార్గెట్ కోసం ఛేదించడం కోసం ఇప్పటికే తెలంగాణ కమలదళం ముందుకెళ్తోంది. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్.. సార్వత్రిక ఎన్నికల్లో పూర్వవైభవం చాటుకునేందుకు తహతహలాడుతోంది. ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గెలుపు కోసం సమీక్షలు జరుపుతూ.. గెలుపు గుర్రాలను వెతికే పనిలో ఉన్నారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టగా? కాంగ్రెస్ మాత్రం ప్రస్తుతం పాలనపై దృష్టి సారించింది. తెలంగాణలో కొత్తగా అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ? ఇంకా పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ కూడా జరగలేదు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసిందని ఆరోపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ఈ అమలుకు రేవంత్ సర్కార్ వంద రోజులను టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ లెక్కన మార్చి రెండో వారంలో రేవంత్ వంద రోజుల పాలన పూర్తి అవుతుంది. దీంతో ఆరు గ్యారంటీలు అన్నీ క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కానప్పటికి గ్రౌండ్‌లో శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల్లో ఉండటంతో.. ఆరు గ్యారంటీలకు నిధులు ఎలా సమకూర్చుకుంటుంది? వాటిని ప్రజల వద్దకు ఎలా చేర్చాలన్నది కాంగ్రెస్ సర్కార్‌ను కలవరపెడుతోంది. వాటిలో మహాలక్ష్మిలో ప్రతి పేద మహిళలకు 2 వేల 500 నగదు, రైతు భరోసా, రైతు రుణమాఫీ ఏక కాలంలో చెల్లించడం.. రేవంత్ సర్కార్‌కు పెద్ద భారంగా కానుంది. మొత్తంమ్మీద అధికారంలో వచ్చామన్న సంతోషం ఓవైపు.. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల భయం మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని కలవరపెడుతున్నాయి. గతంలో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచిన రేవంత్‌కు పార్లమెంట్ ఎన్నికలు కలిసొచ్చి.. సీఎం వరకు నడిపించాయి. ఇప్పుడు అదే పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌కు ఎలాంటి ఫలితాలను కట్టబెడతాయో చూడాలి.

# కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ దోబూచులాట

మొదటిపేజీ తరువాయి...

అన్నారం ప్రాజెక్టు కూడా గ్యారేంటీ లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ఇమేజ్‌ను గోదావరి పాలు చేసిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు ఈ ప్రాజెక్టు గురించి మరింత విశ్లేషణ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్టు గురించి 20 అంశాలపైన నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ ప్రశ్నలు అడుగగా ప్రభుత్వం మారినా కూడా వివరాలు అందజేయలేదని గుర్తు చేశారు. 20 అంశాలలో 11 అంశాలకే అరకొర సమాధానాలు చెప్పారని వెల్లడించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు మాట్లాడిన అంశాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి ప్రాజెక్టులు, స్కాంలపై దర్యాప్తు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టిన కోట్లాది రూపాయల గురించి ఎందుకు మరచిపోయారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో అసలు కాళేశ్వరం ప్రాజెక్టులో నష్టపోయిన పిల్లర్స్ మళ్లీ కడతారా లేదా నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ సలహాలు తీసుకుంటారో చెప్పాలని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని న్యాయ విచారణ పేరుతో ఆలస్యం చేస్తోందన్నారు. కాళేశ్వరం విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజారిటీ లేదని... అందుకే బీఆర్ఎస్‌తో అవగాహన కుదుర్చుకుందని ఆరోపించారు. తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. ఎంఐఎం మధ్యవర్తిత్వంతో మాజీ సీఎం, ప్రస్తుత సీఎంల మధ్య అవగాహన కుదిరిందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్.. మూడు పార్టీలకు అంగీకారానికొచ్చాయన్నారు. అవినీతి, కుటుంబ పాలన వలనే ఎన్నికలల్లో ప్రజలు కేసీఆర్‌ను ఓడించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రేమతో ప్రజలు అధికారం ఇవ్వలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ, కేసీఆర్ పీడ విరగడ కావాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు అధికారమిచ్చారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# ఎపిలో కాంగ్రెస్ కు జవజీవాలు కల్పించే యత్నం

మొదటిపేజీ తరువాయి...

అన్ని విషయాలపై రెండు రోజుల్లో స్పష్టత ఇస్తానని షర్మిల వెల్లడించారు. తనతో కలిసి నడుస్తానన్న ఎమ్మెల్యే ఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న షర్మిల.. తెలంగాణ ఇవ్వడం వల్లే ఏపీలో కాంగ్రెస్ నష్టపోయిందని అన్నారు. ఏఐసీసీ పదవి చేపడితే ఇరు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం చేసే అవకాశం ఉంటుందన్న నేతల వాదనతో ఆమె ఏకీభవించారు. తెలంగాణలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఏపీలోనూ పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోందని, ఇందులో భాగంగానే షర్మిలకు కీలక పదవి అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అటు, వైఎస్ షర్మిలకు ఏఐసీసీలో కీలక పదవి దక్కే అవకాశం ఉందని వైఎస్సార్టీపీ ప్రధాన కార్యదర్శి తూడి దేవేందర్ రెడ్డి వెల్లడించారు. ఆమె ఎల్లుండి కాంగ్రెస్ పార్టీలో చేరతారని చెప్పారు. పార్టీ నేతలకు కీలక పదవులు ఉంటాయని షర్మిల స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశం అనంతరం షర్మిల కుటుంబ సమేతంగా ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ పత్రికను వైఎస్సార్ ఘాట్ వద్ద ఉంచి నివాళి అర్పిస్తారు. జనవరి 4వ తేదీన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తున్నట్లు ఆమె నేతలకు తెలిపారు. ఇందులో భాగంగానే ఆమె బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారని తెలుస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిపిన తర్వాత షర్మిల పార్టీ విలీనానికి సంబంధించిన అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. ఏపీలో మళ్లీ పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ అందులో భాగంగానే షర్మిలను పార్టీలోకి ఆహ్వానించింది. ఇక షర్మిలకు ఏపీ పార్టీ పగ్గాలు అప్పగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపు తోందని సమాచారం. ఈ మేరకే ఇప్పటికే షర్మిల భర్త అనిల్ కుమార్‌తో ఇప్పటికే ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరిపినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇక షర్మిలను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకురావడంలో.. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక పాత్ర పోషించినట్లు చెబుతున్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి డీకే సన్నిహితుడుకావడంతోనే కాంగ్రెస్ పెద్దలను ఒప్పించి, ఏపీలో షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించడానికి ఆయన రంగం సిద్ధం చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. మరి షర్మిల తిరిగి కాంగ్రెస్‌లోకి చేరడం ఆ పార్టీకి ఏమేర ఉపయోగపడుతుంది.? ఇది ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు నాంది పలుకుతుందో చూడాలి.

# వెలికట్ట గ్రామ ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ



కొండపాక యదార్థవాధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలైన ఆరు గ్యారెంటిలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గాను ప్రజాపాలన పేరిట సమగ్ర సమాచార సేకరణలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా మంగళవారం రోజు మండల పరిదిలోని వెలికట్ట గ్రామపంచాయితీ ఆవరణలో అధికారులు ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ అమ్ముల రమేష్, పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ఎంపిటిసి చింతల సాయి బాబా వార్డ్ సభ్యులు అధికారులు డి ఎల్ పి ఓ వేదవతి ఎంపీడీవో రాంరెడ్డి ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ ఎలక్ట్రిసిటీ ఏఈ సత్యం పిఆర్ఏ తిరుపతిరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ అమీనా బేగం ఏపీఎం శ్రీనివాస్ టి ఏ శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ నర్సింలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు పెరుగు అంజయ్య కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మెరుగు ప్రభాస్ గ్రామ అధ్యక్షుడు పెరుగు తిరుపతి వార్డ్ మెంబర్లు దొమ్మాట మహేష్ బొంతల కిషన్ శ్రీనివాస్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకుడు బూర్గుల నరేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు త్రినేష్ యాదవ్ గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లాను అభివృద్ధి పదములో నిలుపుదాం: కలెక్టర్ రాజర్షి షా

**మెదక్ యదార్థవాది ప్రతినిధి** జిల్లా అధికార యంత్రాంగమంతా సమిష్టిగా పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్ వెంకటేశ్వర్లు అదనపు జిల్లా ఎస్పీ మహేంధర్ డి ఆర్ ఓ పద్మశ్రీ జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బందితో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అంకితభావంతో సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్ జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షులు నరేంధర్ జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి డి ఆర్ డి ఓ శ్రీనివాస్ డి ఎఫ్ ఓ రవి ప్రసాద్ జిల్లా మైన్స్ ఓ జియాలజీ శాఖ సహాయ సంచాలకులు జయరాజ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి జిల్లా సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరిబాబు డి సి ఎస్ ఓ బ్రహ్మారావు పట్టణాభివృద్ధి అధికారిణి ఇందిర ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి మునిసిపల్ కమిషనర్లు, జానకిరామ్ సాగర్ వెంకట గోపాల్ వివిధ శాఖల అధికారులు టి ఎన్ జి ఓస్ కార్యదర్శులు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలపై బిఆర్ఎస్ దృష్టి

మొదటిపేజీ తరువాయి...

దీంతో ఈ రెండు లోక్ సభ స్థానాలలోనే పోటీ కోసం తహతహలాడుతున్న బీఆర్ఎస్ ఆశావహుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇతర జిల్లాలకు చెందిన నేతలు సైతం ఈ రెండు స్థానాలలోనూ ఎక్కడో ఒకచోట నుంచిపోటీ చేయడానికిఆసక్తి చూపుతున్నారు. మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆసక్తి చూపుతుండగా.. మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిలూ కూడా రేసులో ఉన్నామంటున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సైతం తమ కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సికింద్రాబాద్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తనయుడు సాయికిరణ్ కూడా రేసులోకి వచ్చారు. అలాగే దాసోజు శ్రవణ్ కూడా ఇక్కడి నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. అయితే గ్రేటర్ పరిధిలోనే ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై మాత్రం బీఆర్ఎస్ పెద్దగా దృష్టి పెట్టడం లేదు.

# పెట్రోల్, డీజిల్‌కు పోటెత్తిన వాహనాలు..

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రక్కు డ్రైవర్ల ఆందోళనల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో నగరంలోని పలు బంకుల ఎదుట నో స్టాక్ బోర్డులు వెలిశాయి. క్రమంలో పెట్రోల్, డీజిల్ కోసం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వేలాది వాహనాలు రోడ్లపైకి వచ్చాయి. పెట్రోల్ బంకుల ఎదుట వాహనాలు భారీగా బారులు తీరారు. ఒక్కసారిగా వాహనాలన్నీ రోడ్డెక్కడంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఖైరతాబాద్ ? లక్డీకపూల్ మార్గంలో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. మెహదీపట్నం ? లక్డీకపూల్ మార్గంలోనూ వాహనాలు స్తంభించాయి. పంజాగుట్ట ? బేగంపేట మార్గంలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ కాగా.. పంజాగుట్ట వంతెనపై నెమ్మదిగా వాహనాలు సాగుతున్నాయి. బంజారాహిల్స్, కూకట్‌పల్లితో పాటు పలు మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇదిలా ఉండగా.. హిట్ అండ్ రన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. కొత్త నిబంధనలు వ్యతిరేకిస్తూ ట్రక్కు డ్రైవర్లు ఆందోళనకు దిగారు. ఆయిల్ ట్యాంకుల డ్రైవర్ల ధర్నాతో బంకుల వద్ద ఇంధన సరఫరా నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా ఇంధన ట్యాంకర్లు, ట్రక్కుల డ్రైవర్లు మెరుపు సమ్మెకు దిగారు. ఇంధన సరఫరా నిలిచిపోవడంతో బంకుల ఎదుట నోస్టాక్ బోర్డులు వెలిశాయి. కొరత వస్తుందనే భయంతో బంకులకు క్యూటిన వాహనదారులు క్యూకట్టారు. హైదరాబాద్‌తో చాలా రాష్ట్రాల్లో ఇంధన కొరత ఎదురవుతున్నది.

# కేరళలో సత్తా చాటేందుకు బిజెపి యత్నం

మొదటిపేజీ తరువాయి...

బుధవారం ఆయన కేరళలోని త్రిసూర్‌లో మహిళలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి 2 లక్షల మంది వనితలు హాజరవుతారని అంచనా. ఈ కార్యక్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రధాని వివరించనున్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ తెక్కింకాడు మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, సామాజిక సంస్కృతిక కార్యకర్తలతోపాటు వివిధ రంగాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నేతలు చెప్పారు. మోదీ త్రిసూర్ పర్యటన మైలురాయిగా నిలుస్తుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ అన్నారు. రాష్ట్రంలో అధికార ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష యుడీఎఫ్ త్వరలో రాజకీయ పతనాన్ని చవిచూస్తాయని సురేంద్రన్ విమర్శించారు.

## కిషన్‌రెడ్డి.. కామన్‌సెన్స్ ఉన్నదా?

**బరాజ్ కుంగితే ఎందుకు సందర్శించలేదు?**

**కాంగ్రెస్‌పై బురదజల్లే యత్నం**

**కాళేశ్వరంపై ఈ వారంలో జ్యుడీషియల్ విచారణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

హైదరాబాద్, : మేడిగడ్డపై మాట్లాడేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కొంచెమైనా కామన్‌సెన్స్ ఉండాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్ర సంస్థలు రుణాలిచ్చిన మేడిగడ్డ కుంగిపోతే కేంద్ర మంత్రిగా ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని కిషన్‌రెడ్డి చేసిన సవాల్‌కు ఉత్తమ్ మంగళవారం కౌంటర్ ఇచ్చారు. సచివాలయంలోని మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ? కిషన్‌రెడ్డి కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ పదేండ్లపాటు కలిసి పనిచేసి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చి 20 రోజులు కూడా కాని తమపై నెపాన్ని నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంలో అవినీతికి కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇచ్చిందని ఆరోపించారు. నిబంధనలు మార్చడం ద్వారా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.1.25 లక్షల కోట్లు, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా రూ.60 వేల కోట్లు రుణాలు ఇచ్చిందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని ప్రభుత్వాల అవినీతిపై కేసులు పెట్టిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వంపై కేసులు ఎందుకు పెట్టలేదని, విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంపై తమ ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నదని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా వారం రోజుల్లోనే జ్యుడీషియల్ విచారణ వేయబోతున్నామని ప్రకటించారు. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు.

కొన్ని పోలింగ్ కేంద్రల వద్ద ఓట్ల నాడిని తెలుసుకుని ఒక అంచనాకు వస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సేకరించిన సమాచారంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో లెక్కకడతారు. ప్రీపోల్ సర్వేలో ఎవరిని ప్రశ్నించాలనేది నిర్వాహకులు ముందే నిర్ణయించుకుంటారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, కులం, మతం, పేదలు, మధ్యతరగతి ఇలా వివిధ వర్గాల వారీగా ఓటర్లను ఎంచుకొని సర్వే చేస్తారు. కానీ ఎగ్జిట్‌పోల్‌లో అలా కాదు. పోలింగ్ రోజే, ఓటు వేసేందుకు వచ్చే వారిని మాత్రమే ప్రశ్నించి సమాచారం సేకరిస్తారు. సాధారణంగా పోలింగ్ పూర్తైన వెంటనే అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్ వైపు మళ్లుతుంది. ఎలక్షన్లకు ముందు వివిధ సంస్థల సర్వేలు హడావిడి చేస్తే, పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ అంచనాలు హీట్ పెంచుతుంటాయి. ఏపార్టీకి ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. ఓటర్లు ఎవరికి పట్టం కట్టబోతున్నారు. విజయం ఎవరిని వరించనుంది. ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది. ఇలాంటి ప్రశ్నల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ గురించి అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తుంటారు. ఈ క్రమంలో అసలు ఎగ్జిట్ పోల్స్ అంటే ఏంటి? వాటిని ఎలా నిర్వహిస్తారు ? ఎగ్జిట్ పోల్స్ చెప్పే లెక్కలు ఎంత వరకు నిజం.. అనే విషయాల గురించి తెలుసుకుందాం. ఎగ్జిట్ పోల్స్ అనేది ఒక నిర్దిష్ట ఎన్నికలలో ఓట్లు ఎలా పడ్డాయనే దాని గురించి ఇచ్చే సమాచారం. దీన్ని వార్తా సంస్థలు, ఇతర ఏజెన్సీలు నిర్వహించే ఓటరు సర్వేలు. ఎగ్జిట్ పోల్స్ ఓటింగ్ సరళి గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తాయి. తద్వారా విజేతలను అంచనా వేయడంలో సహాయపడతాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు పూర్తిగా నమ్మదగినవి కానప్పటికీ, అవి ఎన్నికలకు సంబంధించిన అనేక అంశాల గురించి స్థూలమైన అంచనాను అందిస్తాయి. కొన్ని ప్రత్యేక సంస్థలు ఎన్నికలకు ముందు ప్రీపోల్స్, ఎన్నికల తర్వాత ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తుంటాయి. ప్రీపోల్స్ సర్వేలు ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు చేపట్టే ప్రక్రియ. వివిధ రాజకీయ పార్టీల పొత్తులు, సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక ప్రభావం ఎలా ఉండబోతుందని విశ్లేషిస్తారు. పోలింగ్ తేదీ సమీపించినప్పుడు నియోజకవర్గాల వారీగా కొంతమంది ఓటర్లను ర్యాండమ్‌గా సెలెక్ట్ చేసుకుని ప్రీపోల్స్ నిర్వహిస్తారు. అయా నియోజకవర్గాల వారీగా ఓటర్లను కలుసుకుని ఏ అభ్యర్థి నిలబడతారు, ఏ పార్టీకి విన్నింగ్ ఛాన్స్ ఉందినే విషయాన్ని సేకరించి పోల్ రిజల్ట్ వెల్లడిస్తారు. మొత్తంగా చూస్తే ప్రీపోల్ సర్వేలతో పోలిస్తే ఎగ్జిట్ పోల్స్‌లో ఖచ్చితత్వానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎగ్జిట్ పోల్ అంచనాలు రిజల్ట్‌కు దాదాపు దగ్గరగా ఉంటాయి. ఎన్నికల పోలింగ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతుంది. ఎగ్జిట్ పోల్ నిర్వాహకులు దాదాపు అన్ని వర్గాల ఓటర్లు కవర్ అయ్యేలా వేర్వేరు సమయాల్లో ఓటర్ల స్పందనను తెలుసుకుంటారు. కానీ ఈ ప్రక్రియను ఎంత ఎక్కువ మంది పకడ్బందీగా, విస్తృతంగా నిర్వహిస్తేనే కచ్చితమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం తెలంగాణతో సహా 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు పలు విడతల్లో పోలింగ్ జరగ్గా.. తెలంగాణకు నవంబర్ 30న పోలింగ్ ముగిసింది. పోలింగ్ ఉదయం 7 నుంచి 5 గంటల వరకు సాగనుంది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ ముగిసిన గంట తర్వాత అంటే సాయంత్రం 6 గంటలకు ఆయా సంస్థలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు విడుదల చేస్తారు..

పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. రెండు, మూడు నెలల క్రితం వరకు మామూలుగానే ఉన్న ధరలు అమాంతం పెరగడంతో ఇబ్బందిపడుతున్నారు. దొడ్డు బియ్యం తినలేక, సన్నబియ్యం కొనలేక ఒక పూట పస్తులుండే పరిస్థితి దాపురించింది. గతంలో క్వింటాలు సన్న బియ్యానికి రూ.4వేల నుంచి రూ.4500 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.6వేల నుంచి రూ.7 వేల వరకు సామాన్యులు కొనలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బియ్యం ధరలను అదుపు చేసి, సామాన్యులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చుకలు చూపిస్తున్నాయి. గత నెల రోజులతో పోలిస్తే ప్రస్తుతం బియ్యం ధరలు అమాంతం పెరిగి సామాన్యులు తినలేని దుస్థితి వచ్చింది. క్వింటాలుకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే పాత, కొత్త బియ్యానికి రెకలు వచ్చాయి. పెరిగిన బియ్యం ధరలతో రైతులు పండించిన ధాన్యానికి ధరలు వివరీతంగా పెరిగాయి. దేశంలో ఆహార గింజల కొరతతోపాటు యాసంగిలో వరి కోతల ముందు తుపాన్ ప్రభావంతో రైతుల ధాన్యం తడిసిపోయింది. దీనికి తోడు ఇతర రాష్ట్రాల్లో ధాన్యానికి డిమాండ్ రూ.వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. విజయమసూరి కొత్త బియ్యానికి క్వింటాలు రూ.4500 నుంచి రూ.4800 వరకు, పాత బియ్యానికి రూ.5800 నుంచి రూ.6200, ఆర్ఎన్ఆర్ బియ్యానికి కొత్త వాటికి రూ.5200 నుంచి రూ.5500 వరకు ఉండగా పాత బియ్యానికి రూ.6,500 నుంచి రూ.6,800 వరకు పెరిగింది. జై శ్రీరామ్ కొత్త బియ్యానికి రూ.6000 నుంచి రూ.6200 వరకు, పాత బియ్యానికి రూ.7500 నుంచి రూ.7800 వరకు ప్రస్తుతం ధరలు ఉన్నాయి. దీంతో సన్నబియ్యం కొనాలంటే జనం జంకుతున్నారు.

క్వింటాకు రూ. 2వేల వరకు పెరిగింది: గతంలో ఎప్పుడూ లేనివిధంగా బియ్యం ధరలు అమాంతం పెరిగాయి. గతంలో సన్నబియ్యం క్వింటాలుకు రూ.4వేల నుంచి రూ.4,500వరకు ధర ఉండేది. ఈ ఏడాది రూ. 6వేల నుంచి రూ. 7వేల వరకు ధర పలుకుతున్నది. అంటే సుమారు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ధర పెరిగింది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పేద కుటుంబాలైతే సన్నబి య్యం తినే అవకాశం లేకుండా పోతున్నది. ప్రభుత్వం బియ్యం ధరలను అదు పు చేయకపోతే పేదలు మూడు పూటలా అన్నం తినే అవకాశం ఉండదు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ.... వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి విజయమ్మని నెల రోజుల తర్వాత హైదరాబాద్‌లో కలిసేందుకు వెళ్లాను. కుటుంబ సభ్యులను కూడా కలవకూడదా అని ప్రశ్నించారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. తెలంగాణ ఎన్నికల సమయంలోనే షర్మిల కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరిగిందన్నారు. ఎవరు ఏ పార్టీలో చేరినా వైసీపీకి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. కొందరు వ్యక్తిగత కారణాలతో పార్టీ మారుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కొంత మందికి టికెట్ ఇచ్చే అవకాశం లేదన్నారు. వారికి నచ్చ జెప్పే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారని చెప్పారు. అనకాపల్లిలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయన్నారు. దాడి వీరభద్రరావుకి రాబోయే ఎన్నికల్లో టికెట్ ఇచ్చే పరిస్థితి లేదని.. అయన రాజీనామా చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారడం సహజమన్నారు. జగన్‌ను ఎదుర్కొనలేక ఇలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడెక్కడ పార్టీ బలహీన పడిందో అక్కడ సీట్ల విషయంలో మార్పులు, చేర్పులు ఉంటాయని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# తెలుగు సాహిత్య కళా నిధి రాఘవచారి పరిశోధన పీఠం






***నిత్యా సాహిత్య పరిశోధన కేంద్రం.***
***2200 పైగా అపురూప పుస్తకాలు***
***పీఠం ద్వారా 10 పుస్తకాల వరకు ప్రచురణ***
***పోటీ పరీక్షలకి ప్రత్యేక బ్లాగ్***
***తెలుగులో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్***
***పూర్వ విద్యార్థి, మాజీ ప్రభుత్వ సలహాదారు***
***కె. వి రమణ చారి కృషి నిరూపమానం***

సిద్దిపేట:సిద్దిపేట ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ఏర్పాటు చేసిన కె. వి రాఘవచారి సాహిత్య పరిశోధన పీఠం తెలుగు సాహిత్యంలో కొత్త పుంతలు తొక్కుతోంది. పరిశోధన కేంద్రంగా, పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయడంలో తనవంతు పాత్ర అద్భుతంగా పోషిస్తుంది. తెలుగు వెలుగు విరా జిల్లుతూ భవిష్యత్తు తరాలకు సాహిత్యాన్ని అందిస్తూ తన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది.. అనలు తెలుగు సాహిత్య వరిశోదన పీఠం ఎలా ప్రారంభమయ్యింది..అనలు లక్ష్యం ఏమిటి...

**కె. వి రమణాచారి తండ్రి రాఘవచారి జ్ఞాపకార్థం...:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి,ప్రభుత్వ మాజీ సలహాదారు కె.వి రమణాచారి తండ్రి, ప్రముఖ కవి కె. వి రాఘవచారి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాలా సంవత్సరాల పాటు అధ్యాపకులుగా పని చేశారు.వారి జ్ఞాపకార్థం 2017 ఆగస్ట్ లో ఈ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసాద్ సహకారంతో కే. వి రాఘవచారి స్మారక పరిశోధన పీఠం స్థాపించారు. తెలుగు పై ఆయనకున్న మక్కువ, సాహిత్యం పై ఆయనకున్న అభిమానం పీఠం స్థాపనకు నాంది పలికాయి. రాష్ట్రంలోనే సాహిత్య పరిశోదన ముఖ్య లక్ష్యంగా ఏర్పాటైన సాహిత్య పీఠం కలిగిన ఏకైక కళాశాల ఇది కావడం గమనార్హం. కలశాలలో తెలుగు విభాగం పర్యవేక్షణలో ఉండే కేంద్రంలో ప్రతి సంవత్సరం కె వి రమణాచారి తన సొంత డబ్బులతో 100 కు పైగా అరుదైన సాహిత్య పుస్తకాలను అందిస్తున్నారు. ఇప్పటికి ఈ గ్రంథాలయంలో 2200 పుస్తకాలతో పాటు,తాళపత్రాలు కూడా అందుబాటులో ఉండడం విశేషం. చెప్పెల హరినాథ శర్మ, మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభమైన పరిశోధన కేంద్రం నిత్య తెలుగు పరిశోదన కేంద్రంగా గుర్తింపు పొందింది.కె వి రాఘవచారి పేరు మీద ప్రత్యేక అలుమ్ని బ్లాక్ ఏర్పాటు చేసి అందులో పుస్తకాలను అందుబాటులో ఉంచారు. లైబ్రరీకి కావాల్సిన అల్మారా లాంటి వాటిని కూడా రమణాచారి అందించారు.

**సదస్సులు,ప్రత్యేక వర్క్ షాప్ లు...:** కె వి. రాఘవచారి స్మారక సాహిత్య పీఠం ద్వారా ఇప్పటివరకు జాతీయ స్థాయిలో రెండు సదస్సులు, 4 వర్క్ షాప్ లు నిర్వహించారు. 20 వ శాతాబ్దపు తెలంగాణ పద్య ప్రతిభ పేరుతో 2019 లో ఏర్పాటు చేసిన సదస్సులో ఎంతో మంది వక్తలు హాజరయ్యారు. తెలుగు సాహిత్యం దాని అవసరాన్ని తెలియజేశారు. అంతే కాకుండా ఈ కేంద్రం ద్వారా 2023 లో కమనీయ తెలుగు రామాయణంపై 4 వర్క్ షాప్ లను నిర్వహించారు. ఈ పీఠం ద్వారా పద్యం, కథ, కవిత లపై ప్రత్యేక శిక్షణ ఇస్తూనే , సింపోజియం పై చర్చలను కొనసాగించారు అధ్యాపకులు.

**సాహిత్య పీఠం ద్వారా 10 పుస్తకాల ప్రచురణ...:** సాహిత్య పీఠం ఏర్పాటు చేయడం ఒక ఎత్తైతే దానిని కాపాడుకుంటూ తెలుగులో పరిశోధనలు చేస్తూ భవిష్యత్తు తరాలకు సాహిత్యం అందించడం గొప్ప విషయం. ఇందులో తెలుగు విభాగం పూర్తిగా సఫలమైంది. తెలుగు పరిశోదన కేంద్ర ఏర్పాటు తర్వాత ఇప్పటివరకు 10 కి పైగా పుస్తకాలు సిద్దిపేట డిగ్రీ కళాశాల ఐఎస్‌బిఎన్( ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్ నెంబర్) తో ముద్రించారు. ఇందులో తెలుగు సాహిత్యాన్ని సంబంధించి 8 పుస్తకాలు ఉండగా ఒకటి హిస్టరీ, మరొకటి బయో టెక్నాలజీ సబ్జెక్ట్ లకు సంబంధించి ఉన్నాయి. సింహాసనం ద్వాత్రుంశిక, తాళ పత్రాలు,ఆరాధన విద్యా సర్వస్వం, తెలుగు సాహిత్య విమర్శ దర్శనం,రాజస్మయి రహస్యం లాంటి అరుదైన పుస్తకాలు అందుబాటులో ఉండడం విశేశం.

**పరిశోధనలు, పోటీ పరీక్షలకు నెలవు..:** సిద్దిపేట సాహిత్య పీఠం చేస్తున్న కృషి అటు తెలుగు సాహిత్యాన్ని భవిషత్తు తరాలకు అందించడానికి పరిశోధనలు మాత్రమే కాకుండా నేటి తరం విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి అనేక అనేక పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ఇప్పటికి ఇక్కడ పరిశోదన చేసిన విద్యార్థులు నెట్-సెట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆరుగురు ఎంపికవ్వడం మరో విద్యార్థి పీహెచ్ డీ జూనియర్ ఫెల్లో షిప్ సాధించడం, మరో 7 గురు విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఉత్తీర్ణులు అవడం చెప్పుకోదగ్గ విశేషాలు..అలాగే తెలుగు సాహిత్యం లో ప్రతి సంవత్సరం ప్రతిభ చూపిన విద్యార్థులకు రాఘువచారి పేరు మీద బంగారు పతకాలు కూడా అందిస్తున్నారు. ప్రతి రోజు దాదాపు 40 నుండి 50 మంది విద్యార్థులు లైబ్రరీ ని సందర్శించడం, ఇక్కడ పుస్తకాలు చదవడంతో పాటు, తాళపత్రాలపై పరిశోదన చేస్తున్నారు. అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక వెబ్ సైట్ కూడా ఏర్పాటు చేశారు. ష్టబిబిజూ// ఎ ల తీ జీ ణ ష్ట జీ ల జీ ఇ ష్ట జీ తీ ఎ జీ బ బ జూ వ వ బి జీ ఎ ఎశ్రీనీణబజూనీబి.ఇనీఎ సందర్శించవచ్చు.

**తెలుగు సాహిత్యం ముందు తరాలకు అందిస్తాం..**
**మహేందర్: తెలుగు సహాధ్యాపకులు**

కె వి రమణాచారి స్థాపించిన రాఘవచారి స్మారక సాహిత్య పరిశోదన పీఠం తో తెలుగు సాహిత్యాన్ని భవిష్యత్తు తరాలకు అందిస్తున్నాం. కేవలం పరిశోదన కేంద్రం గానే కాకుండా పోటీ పరీక్షలకు అభ్యర్థులను కూడా సహకారం అందిస్తున్నాం.ఇప్పటికి జాతీయ సదస్సులు నిర్వహించాం భవిష్యత్తులో తెలుగు సాహిత్యం అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తాం.

# ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు: జిల్లా కలెక్టర్



జగిత్యాల యదార్థవాది ప్రతినిధి ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రతీ ఇంటికి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని, ప్రతీ ఇంటికి ఒకటే దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం జగిత్యాల గ్రామీణ మండలంలోని హస్నాబాద్, మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కోరుట్ల పట్టణ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలలో భాగంగా లబ్దిదారుల నుండి దరఖాస్తు ఫారంను స్వీకరిస్తున్న పద్ధతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబర్ 9 న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్య ఖర్చులకు 10 లక్షల వరకు పెంచడం జరిగిందని మిగతా 5 గ్యారెంటీలకు గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు గ్రామాలు పట్టణాల్లోని అర్హులైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి ప్రభుత్వమే ఉచితంగా గ్రామ పంచాయతి మండల, మున్సిపల్ అధికారుల ద్వారా సరఫరా చేయడం జరుగుతున్నదని తెలిపారు. అట్టి దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు అధార్ కార్డ్ జిరాక్స్ లు మాత్రమే జత చేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని వివరించారు. గ్రామాలు, పట్టణాలు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలోనే కాకుండా ఈ నెల 6 వరకు స్థానిక పంచాయతి కార్యదర్శులకు, మున్సిపల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇచ్చిన దరఖాస్తుకు రశీదు పొందాలని దరఖాస్తు దారులకు తెలిపారు. ఈ అంశాలకు సంబంధించిన దరఖాస్తులే కాకుండా రేషన్ కార్డు భూ సమస్యలు ఇతర ఎలాంటి సమస్యలైన దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్లలో అందజేయవచ్చని అన్నారు. ఈ ధరఖా స్తులన్నింటిని ఆన్ లైన్ లో పొందుపరిచి అర్హులైన లబ్దిదారులకు వంద రోజుల్లో లబ్ది చేకూరనున్నట్లు తెలిపారు. చిట్ట చివరి అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందించడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే గ్రామలు, పట్టణాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 190 టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల 85 వేల హౌజ్ హోల్డ్స్ ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 1లక్ష లక్ష 35 వేల 500 అప్లికేషన్లు పంపిణి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని దరఖాస్తు దారుడు ఇచ్చిన ధరఖాస్తునకు రశీదు అందజేయాలని అన్నారు. ఆయా ప్రాంతాలలో పరిశీలించిన కేంద్రాలలో ఆర్డిఓ రాజేశ్వర్ డి.పి.ఓ దేవరాజ్ మైనింగ్ సహాయ సంచాలకులు విజయ్ కుమార్ రాథోడ్ ఆర్ అండ్ బి ఈ.ఈ. శ్రీనివాస్ ఆయా గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అధికారులు ఆయా మండలాల ఎం.పి.డి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం, :: అనంతపురం అర్బన్ వైసీపీ టికెట్ పై రోజు రోజుకి పోటీ పెరుగుతోంది. ఇప్పటి వరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసిపి టికెట్ కు ఎవరూ పోటీలో లేరనుకున్నారు. కానీ ఒక్కరోజులో సీన్ మారిపోయింది. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఆశావహులు తామే టికెట్ రేసులో ఉన్నామని చెప్పకనే చెప్పేశారు. దీంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వేంకట రామి రెడ్డికి కలవరం మొదలైంది. ఇంతకీ ఎవరు ఆ వ్యాఖ్యలు చేశారంటే..ఎన్నికలు మరో రెండు మూడు నెలల్లో జరగనున్న నేపథ్యంలో అనంతపురంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ టికెట్ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కాని నిన్న మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న నేతలు హడావుడితో అనంతపురం జిల్లా కేంద్రంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మళ్లీ టికెట్ ఇస్తారన్న ప్రచారం సాగింది. ఆయన పై ఎలాంటి వ్యతిరేకతలు లేవు. నిన్నటి వరకు సైలెంట్ గా కనిపించిన రెండు సామాజిక వర్గాలకు సంబంధించిన ఇద్దరు నేతలు తెరపైకి రావడం ఒక్కసారిగా రాజకీయాల్ని వేడెక్కించాయి. సీఎం జగన్ జన్మదిన వేడుకలను వారు వేదికగా చేసుకొని బల ప్రదర్శనకు దిగారు. వారిలో ఒకరు అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్

జరిగాయి. ఈ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మహాలక్ష్మి శ్రీనివాస్ పోటీ చేశారు. అ ఎన్నికల్లో తన ప్రత్యర్థి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి గెలుపొందాడు. 2014 ఎన్నికలకు ఆయన పూర్తిస్థాయిలో సిద్ధమైన తరుణంలో అనూహ్యంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి టీడీపీ టికెట్ వచ్చింది. దీంతో మనస్థాపంతో మహాలక్ష్మి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 వరకు ఆయన పార్టీ కోసం ఎంతో చేశారు. కానీ 2019 ఎన్నికల్లో దాదాపు టికెట్ వచ్చిన పరిస్థితి కనిపించింది. కానీ చివరి క్షణంలో ఆ టికెట్ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వచ్చింది. దీంతో నిరుత్సహపడకుండా కార్పొరేటర్ గా పోటీ చేసి మేయర్ రేసులో నిలిచారు. కానీ ఆ పదవి మరొకరికి పోయింది. దీంతో అసంతృప్తిగా ఉన్న మహాలక్ష్మి శ్రీనివాస్ కు అనంత పురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ గా అవకాశం కల్పించారు. రెండేళ్ల తర్వాత కూడా ఆయనకు ఆ పదవిని కొనసాగించారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నగరంలో కనివిని ఎరుగని రీతిలో ఫ్లెక్సీలు, హోర్డింగులతో హోరెత్తించారు. వందలాది మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఒక భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేసి జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఇదంతా చేస్తున్నది ఆయన టికెట్ కోసమేనని అంతా భావిస్తున్నారు.మరోవైపు ఉర్దూ

టికెట్ రేసులో ఉన్న కారణంగానే ఇలా చేస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు మైనార్టీలవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ కోటాలో టికెట్ సాధించాలని నదీమ్ ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారుగా 60 వేల ఓట్లకు పైగా మైనార్టీలవి ఉన్నాయి. గత కొన్ని రోజులుగా మైనారిటీలకు టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఉంది. అందుకే నదీం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మహాలక్ష్మి శ్రీనివాస్ కూడా సామాజిక వర్గ ఈక్వేషన్స్ తోనే తెరపైకి వచ్చారు. మైనారిటీల తర్వాత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బలిజల ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. సుమారుగా 45 వేల ఓట్ల వరకు వీరివి ఉన్నాయి. నేపథ్యంలో ఈసారి కచ్చితంగా బలిజలకే టికెట్ ఇస్తారన్న ప్రచారం రెండు పార్టీల్లోనూ ఉంది. అందుకే మహాలక్ష్మి శ్రీనివాస్ చివరి నిమిషంలో తెరపైకి వచ్చారు.జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను వేదికగా చేసుకొని టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇది ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వర్గీయులు కొంత ఆందోళన రేకెత్తిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా ఎక్కడా ఈ విధంగా ఫ్లెక్సీలు ఓటింగ్ లు జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయలేదు. కానీ టికెట్ రేసులో ఉన్న ఈ ఇద్దరు నేతలు చేస్తున్న ప్రయత్నాలు మాత్రం హాట్ టాపిక్ గా మారాయి.

కమాన్ పూర్ ప్రజా క్రాంతి జనవరి 2: పేదల ముఖంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిందని పన్నూరు ఎంపీటీసీ చిందనీ మహేష్ పటేల్అన్నారు.మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో... పన్నూరు ఎంపీటీసీ చిందం మహేష్, వారితోపాటు గాజుల స్వప్న శ్రీనివాస్ వార్డ్ మెంబర్, సిద్ధం స్వర్ణలత మురళీకృష్ణ, వార్డ్ మెంబర్ పెరుమళ్ళ లావణ్య ప్రసాద్, వార్డ్ మెంబర్ ఏరావేనా అజయ్, తాటి సతీష్, సిద్ధం రామనారాయణ, మోత్కూరి వెంకటేష్, చేతి సుధాకర్, గాజుల లక్ష్మణ్, పాల్గొన్నారు.. ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరించడం జరిగింది.

# శ్రీశైలం లో భక్తుడి మృతి

శ్రీశైలం: శ్రీశైలం మహాక్షేత్రంలో ఓ భక్తుడు వైద్యుల సిబ్బంది నిర్లక్ష్యంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. శ్రీశైలంలోని ప్రాదమిక వైద్యశాలకు అనారోగ్యంతో చెరుకున్న గంటపాటు వైద్యశాల సిబ్బంది భక్తుడిని పట్టించుకోలేదని మృతుని భార్య ఆర్తనాదాలతో ఆందోళన చెందింది. అనారోగ్య కారణాలతో వైద్యశాల ముందు ఆటోలోనే వైద్యుల కోసం గంటపాటు వేచి చూసినా వైద్యశాల సిబ్బంది లోపలకు అనుమతించకుండ నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించింది. అనారోగ్యంతో ఉన్న భక్తుడు ఆటోలో నరకయాతనకు గురయ్యాడు. వైద్యశాలకు చేరుకున్న భక్తుడిని ఎంతసేపటికి వైద్యశాలలోకి సిబ్బంది తీసుకెళ్లకపోవడంతో ఆలస్యంగా వచ్చిన 108 సిబ్బంది స్దానిక వైద్యశాల సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. గంటపాటు పేషంట్ వైద్యశాల ముందు ఉంటే ఎందుకు లోపలికి అనుమతించలేదని గట్టిగా 108 సిబ్బంది వాగ్వివాదానికి దిగటంతో అప్పుడు వైద్యశాల సిబ్బంది వైద్యశాలలోకి పేసెంట్ ను స్టెచ్చర్ మీద తరలించారు. వైద్యశాలలో వైద్యులు లేరని అందుకే బయట ఉంచామని వైద్యశాల సిబ్బంది 108 వారికి వివరించారు. వైద్యులు సకాలంలో స్పందించి ఉంటే భక్తురాలి భర్త మృతి చెందేవాడు కాదని హాస్పిటల్ వద్ద ఏడుస్తూ వుంది. వైద్యల సిబ్బంది నిర్లక్ష్యంతో భక్తుడు మృతి చెందాడనే వార్త బయటికి పొక్కటంతో మల్లన్న భక్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మృతుడు తెలంగాణ రాష్ట్రం హైద్రాబాద్ బౌరంపేటకు చెందిన సురేష్ ప్రసాద్ (35) గా హాస్పిటల్ వైద్యులు గుర్తించారు అయితే నిన్న సాయంత్రం శ్రీశైలం ఆలయంలో స్వామిఅమ్మవార్ల దర్శనం చేసుకున్న సిద్దం శెట్టి సురేష్ ప్రసాద్. తరువాత కుటుంబం శ్రీశైలం సమీపంలోని సాక్షిగణపతి ఆలయం దర్శనానికి వెళ్లారు అక్కడ ఉన్నట్లుండి మృతుడు వాంతులు చేసుకుని అనారోగ్యంతో పడిపోయాడు. వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు ఈలోపే ఆటోలో శ్రీశైలం ప్రాదమిక వైద్యశాలకు భక్తుడిని తరలించారు. గంటపాటు వైద్యశాల సిబ్బంది పట్టించుకోకపోవడంతో చివరకు హాస్పటల్ వద్ద భక్తుడు మృతి చెందిన ఘటన శ్రీశైలంలో చోటు చేసుకుంది

# ఖమ్మంలో జీవో అడ్డం పెట్టుకొని... దోచేశారు


ఖమ్మం, : జలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులే కబ్జాకోరులుగా అవతారమెత్తారు. తమ సమస్యలు తీరుస్తారని ఆదరించిన ప్రజల కళ్ళుగప్పి ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములను కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ క్రమబద్ధీకరణ జీవో 58, 59 జీవోను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను చెర పట్టేందుకు బరితెగించిన తీరు విస్మయం కలిగిస్తోంది.ఖమ్మంలో తాజాగా ఓ కార్పొరేటర్ అక్రమాల బాగోతం బయటికొచ్చింది. ప్రభుత్వ అభ్యంతరంలేని ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించడానికి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులనే అస్త్రంగా మలచుకున్న సదరు కార్పొరేటర్ ఎంచక్కా కోట్ల విలువైన భూమిని కొట్టేద్దామని పన్నాగం పన్నారు. ప్రయత్నం పకడ్బందీగానే చేసినప్పటికీ ప్రభుత్వం మారిన ఫలితంగా ఆ గులాబీ కార్పొరేటర్ బండారం బయట పడింది.ఖమ్మం నగర కార్పొరేటర్ పగడాల శ్రీ విద్య ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంప్ లో రామాలయానికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 92 లోని (ఇంటి. నెం. 11-11-20/6 లో) 415 చదరపు గజాల స్థలం క్రమబద్ధీకరించడం కోసం మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కాగా క్షేత్ర స్థాయి విచారణలో భాగంగా విచారణ అధికారి ఆ స్థలాన్ని సందర్శించి ఎంక్వయిరీ పూర్తి చేశారు. విచారణ సమయంలో దరఖాస్తుదారు 2013లో జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు, 2012 జారీ అయిన రేషన్ కార్డు, 2012లో పొందిన పాస్ పోర్టును ఆధారాలుగా చూపించారు. ఇవన్నీ ఆ ఇంటి చిరునామాలో అంటే 11-11-20/6లోనే జారీ చేసినట్లు ఉండటం విస్తుగొలిపే విషయం. ఈ స్థలంలో రెండు గదులు, ఒక హాలుతో పాటు టిన్ షెడ్ ను నిర్మించారు. కాగా ఆమె చూపించిన రుజువులు, విచారణ ఆధారంగా ప్రభుత్వ జీవో 59 కింద అభ్యంతరం లేని స్థలాన్ని క్రమబద్ధీకరించడానికి కోట్ల విలువ చేసే ఈ భూమిని అధికారులు సిఫారసు చేశారు. ఇందుకు అనుగుణంగా మార్కెట్ విలువను దరఖాస్తుదారు నుంచి వసూలు చేసి ఆ స్థలాన్ని ఎంచక్కా క్రమబద్ధీకరించేశారు.ఇదిలా ఉండగా ఎంతో విలువైన సదరు స్థలం ఖమ్మం నగర నివాసి, కార్పొరేటర్ అయిన పగడాల శ్రీ విద్య, భర్త నాగరాజుకు సంబంధించినది కాదని ఇటీవల అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై మున్సిపల్, రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో నిజాలు నిగ్గుతేలాయి. సదరు ఇంటి నెంబర్ 11-11-20/6 వాస్తవానికి సర్వే నెంబర్ 93లో ఉందని, సర్వే నెంబర్ 92లో కాదని అధికారులు నిగ్గు తేల్చారు. ఆ ఇంటి నెంబర్ తో ఉన్న ఇంటిని పదేళ్ల క్రితమే కూల్చి వేశారన్న విషయం స్పష్టమైంది. విచిత్రం ఏమిటంటే రామాలయానికి ఆనుకుని ఉన్న షెడ్కు, ఆ ఇంటి నెంబర్ 11-11-20/6 ను పెయింట్ వేశారు. వాస్తవానికి వారు అందులో నివాసం ఉండరని, ఆ ఇంటిని వేరే వారికి అద్దెకు ఇచ్చారని తెలిపిన విషయంలో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించారని తేటతెల్లమైంది. వేరే ఆస్తిని చూపి సదరు ఇంటి నంబర్తో ఆమె పేర రిజిస్టర్ చేయించుకుని అక్రమముగా క్రమబద్ధీకరణ చేయించుకున్నారని ఎట్టకేలకు అధికారులు తేల్చారు. దీంతో ఆ నిర్మాణంలో తన అద్దెదారులని చెబుతూ కొంతమంది నకిలీ వ్యక్తులను అక్కడ నివాసం ఉంచడం గమనార్హం. ఈ విషయాలన్నీ తాజా విచారణలో తేలడంతో కార్పొరేటర్ శ్రీవిద్య బండారం బట్టబయలైంది. అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో 59 జీవో కింద చేసిన రిజిస్ట్రేషన్ను రద్దు చేసిన అధికారులు సాక్షాత్తు రామాలయం పక్కనే దేవుని సాక్షిగా అక్రమంగా నిర్మించిన టిన్షెడ్ను కూల్చివేశారు. కోట్ల విలువ చేసే 415 గజాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రక్షణ చర్యలు చేపట్టారు. నిన్న మొన్నటి వరకు కొలువై ఉన్న గులాబీ పార్టీ నేతలు అధికారం ముసుగులో బోలెడన్ని అక్రమాలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఖమ్మం నగరంలోని కార్పొరేటర్లే నగరంలోని ఎంతో విలువైన భూములను చెర పట్టారని తెలుస్తోంది. 58, 59 జీవోను అస్త్రంగా మలచుకుని ఎన్నో అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టమవుతోంది. కేవలం అధికార పార్టీ అండ చూసుకొని నగరంలో ప్రభుత్వ భూములతో పాటు వివాదంలో ఉన్న ప్రైవేటు భూములను సైతం లాక్కుని ఎంచక్కా వాటిలో పాగా వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా ఓ ముగ్గురు కార్పొరేటర్లు అధికారం ముసుగులో భారీగా భూ కబ్జాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.ఖమ్మం నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధి సైతం వారి ఆగడాలకు ఊతంగా నిలిచినట్లు ఆరోపణలున్నాయి. కొన్ని భూముల ఆక్రమణ విషయంలో ఆయనే స్వయంగా రంగంలోకి దిగినట్లు కూడా చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో ఖమ్మం నగరంలో ప్రజా ప్రతినిధుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇటీవల ఒక సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం ఇదే అంశంపై అధికారులకు హెచ్చరిక జారీ చేయడం గమనార్హం. చేసిన అక్రమాలన్నింటినీ అధికారులే చక్కదిద్దాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన గట్టిగానే చురక వేశారు. ఖమ్మంలో గెలుపొందిన ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం గత ఐదేళ్లలో ఖమ్మంలో జరిగిన భూకబ్జాలు, అక్రమాలను చక్కదిద్దుతానన్న ఎజెండాతోనే ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఆయన ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ నమోదుకాని 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం బీఆర్ఎస్ నేతల ఆగడాలకు ప్రతీకారమే అన్నట్లు కనిపిస్తోంది.

## లొంక కేసారంలో అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



కమాన్ పూర్ ప్రజా క్రాంతి జనవరి 2. రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో అయోధ్య నుండి తీసుకువచ్చిన అక్షింతలను ఊరేగించారు. రామగిరి మండలం లొంక కేసారం గ్రామానికి అయోధ్య రామ మందిరం నుంచి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ ఎండి మంజూర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి కల్వచర్ల వేణుగోపాల స్వామి ఆలయం నుండి లొంక కేసారం గ్రామంలోని హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర గా వెళ్లి,హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు.ఎండి మంజూర్ సర్పంచ్ గా లొంక కేసారం గ్రామ అభివృద్ధి కోనం అహర్నిశలు కృషి చేస్తూ,మండలంలోని హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం తనవంతు సహాయం చేయడం జరిగింది.ఈ క్రమంలోనే గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాములవారి తలంబ్రాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఓజ్జా ఓదెలు వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెస్ట్ లివింగ్ ప్లేస్ గా భాగ్యనగరం



హైదరాబాద్, : హైదరాబాద్.. ఓ మహానగరం. వేగంగా అభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటోంది. దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందినవారు సైతం హైదరాబాద్లో స్థిరపడుతున్నారు. వాతావరణం పరంగా, వ్యాపారం పరంగా.. ఐటీ ఉద్యోగాల పరంగా హైదరాబాద్ ది బెస్ట్ అని చెప్పొచ్చు. అయితే, హైదరాబాద్లో నివాసం ఉంటే ఖర్చు ఎంత అవుతుంది..? మిగతా మహానగరాలతో పోల్చుకుంటే...? హైదరాబాద్లో ఒక కుటుంబం బతకడానికి ఎంత సంపాదన ఉండాలి..? ఈ ఏడాదికి సంబంధించి చేసిన తాజా సర్వేలు ఏం చెప్తున్నాయి..?దేశంలోని మెట్రో నగరాలతో పోలిస్తే మన హైదరాబాద్లోనే ఖర్చు తక్కువే. కుటుంబ జీవన వ్యయంతోపాటు ఇంటికి అయ్యే ఖర్చును పరిగణనలోకి తీసుకుంటే... పుణె, కోల్కతా తర్వాత స్థానంలో భాగ్యనగరం ఉంది. మిగతా నగరాలతో పోలిస్తే ఇళ్ల ధరలు కూడా హైదరాబాద్లోనే తక్కువ. ముంబైతో పాటు దేశ రాజధాని ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో ఇళ్ల ధరలు, అద్దెలు చాలా ఎక్కువ. ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లో జీవన వ్యయం కూడా ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదని సర్వేలు చెప్తున్నాయి. మానవ జీవనానికి అవసరమైన అన్ని ముఖ్యమైన సౌకర్యాలను అందించే అత్యుత్తమ నగరాలలో హైదరాబాద్ కూడా ఒకటి. ఇక్కడ వాతావరణం బాగుటుంది. హైదరాబాద్ వాతావరణాన్ని అన్ని ప్రాంతాల ప్రజలు ఇష్టపడతారు.కాస్ట్ ఆఫ్ లివింగ్ను అంచనా వేసేందుకు.... ఉద్యోగం లేదా వృత్తి, బ్యాచ్లరా..? కుటుంబమా..? అనేది కూడా లెక్కలోకి తీసుకుంటారు. వారి ఆర్థిక స్థితి, జీవనశైలి, ఖర్చులు వంటివి ఆధారంగా అంచనాలు వేస్తారు. ఆయా ప్రాంతాల్లో ఆస్తుల విలువ.... విద్య, ప్రయాణ, ఇంధన, ఆహార ఖర్చులు, మౌలిక సదుపాయాల వివరాలు తీసుకుని సర్వేలు నిర్వహిస్తారు. ఈ సర్వేల ప్రకారం... హైదరాబాద్లో జీవన వ్యయం ఢిల్లీ, ముంబై, బెంగళూరు లాంటి నగరాల కన్నా తక్కువనే చెప్పాలి. ఉదాహరణకు... హైదరాబాద్లో సింగిల్ బెడ్రూమ్ ఇళ్లు... సుమారుగా 7వేల రూపాయలకే అద్దెకు లభిస్తాయి. అలాగే.. కరెంటు బిల్లు 2వేలు, వైఫైకి వెయ్యి, కిరాణా ఖర్చులు, రవాణా . ఇలా అన్ని ఖర్చులు చూసుకున్నా... నెలకు 20వేల రూపాయలు సరిపోతుందని అంచనా వేస్తున్నారు. మనం ఎంచుకునే ప్రాంతం, అపార్ట్మెంట్ను బట్టి ఖర్చులు పెరుగుతాయని చెప్తున్నారు. హైదరాబాద్ బ్యాచిలర్స్ ఉండేందుకు ఇల్లు కావాలంటే... 8 వేల వరకు అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఇద్దరు, ముగ్గులు ఇలా కలిసి ఉంటే... అద్దె ఖర్చులు పంచుకునే అవకాశం ఉంది. ఇంటి ఖర్చులు కోసం 4వేల రూపాయలు అవుతుంది. రవాణా ఖర్చులు అయితే... బ్యాచ్లర్స్ ప్రజా రవాణా వాడుకోవచ్చు. అప్పుడు ఖర్చు 2వేలకు మించదు. అదే కారులో ప్రయాణిస్తే ఖర్చు పెరుగుతుంది. హైదరాబాద్లో ఒక జంట నివాసం ఉండేందుకు సింగిల్ బెడ్రూమ్ ఇళ్లు సరిపోతుంది. దీనికి అద్దె నెలకు రూ.8 నుంచి రూ.10 వేలు ఉంటుంది. అంతేకాకుండా... కపుల్స్ కు విద్యుత్, ఇంటర్నెట్, వంట గ్యాస్ ఇలా ఇరత్రా ఇంటి ఖర్చుల కోసం డబ్బును ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ఖర్చులు రూ.10,000వేల వరకు ఉంటాయి. ఇక రవాణా కోసం రూ.2వేలపైనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. బ్యాచ్లర్స్, కపుల్స్తో పోలిస్తే... నలుగురు సభ్యులున్న కుటుంబం ఖర్చు అధికంగా ఉంటుంది. పిల్లల విద్య, ఆహారం, ప్రయాణం, వైద్యం కోసం అదనపు ఖర్చులు ఉంటాయి. దీని బట్టి నలుగురు సభ్యులున్న కుటుంబం హైదరాబాద్లో జీవించాలంటే సుమారుగా రూ.30,000 నుంచి రూ.50,000 వరకు ఖర్చు అవుతుంది. హైదరాబాద్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రం రూ. 25,000 బడ్జెట్ సరిపోతుందని చెప్తున్నారు. అయితే... డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కావాలనుకుంటే మాత్రం అద్దె నెలకు 15వేలు ఉంటుందని.. దాన్ని బట్టి ఖర్చులు కూడా పెరుగుతాయని చెప్తున్నారు. ఇలా చూస్తే.. హైదరాబాద్ ఒక బ్యాచ్లర్కు నెలకు సుమారుగా 18వేల రూపాయలు. అయితే, కపుల్కు 22వేలు, ఇద్దరు పిల్లలు ఉన్న కుటుంబానికి 40వేల చొప్పున ఖర్చవుతుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. మరో ప్లస్ పాయింట్ ఏంటంటే... భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన 4వ నగరం హైదరాబాద్. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, జైనులుతోపాటు అనేత మతాల వారు హైదరాబాద్లో ఉంటారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఇది చక్కని ఉదాహరణ. హైదరాబాద్ ప్రజలను హైదరాబాదీలు అని కూడా అంటారు. దేశంలోని ఇతర మెట్రోపాలిటన్ నగరాలతో పోల్చినప్పుడు హైదరాబాద్లో నేరాల రేటు తక్కువగా ఉంది. వీటన్నింటిని బట్టి హైదరాబాద్ బెస్ట్ లివింగ్ ప్లేస్ అని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

రవిని నియామకం చేసినట్లు మాదిగ శక్తి ఫౌండర్ బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. ఈమేరకు రవికి నియామక పత్రం అందించారు. కరీంనగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సన్నీ మాట్లాడుతూ దళిత, కార్మిక ఉద్యమాలలో రవి చురుకుగా పాల్గొంటూ డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్, మాన్యావార్ కాన్షి రామ్ ఆలోచనలతో ముందుకు సాగుతుండడంతో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కల్లెపల్లి రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాదిగ శక్తి ఫౌండర్ బొంకూరి సురేందర్ సన్నికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన శ్యాం ప్రసాద్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జనవరి 02 :** నాగర్ కర్నూల్ ప్రజా పాలన అందించేందుకు టీజేఎస్ ఆలోచనలను పరిగణలోకి తీసుకొని ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించినట్లు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి తెలిపారు మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి సన్మానించినట్లు వివరించారు అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు శ్యాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రొఫెసర్ టీజేఎస్ నేత కోదండరాం ఆధ్వర్యంలో చేసిన కృషిని ఆయన దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం గుర్తింపు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.




తెలంగాణలో ప్రజాపాలన మొదలయ్యింది. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం మొదలయ్యింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన కార్యాచరణ మొదలయ్యింది. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతే గాకుండా ప్రభుత్వాన్ని గడీల నుంచి..ప్రజల చెంతకు తీసుకుని వెళతామని చెప్పారు. అయితే అప్పులకుప్పను ఎలా అధిగమిస్తారన్నదే సమస్య. అప్పులు చేసిన వారిని ఊరికే వదిలితే ఎలా అన్నది కూడా ఆలోచించాలి. తెలంగాణను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఊరికే వదిలేస్తే దానికి అర్థం లేదు. ఆర్థికంగా దెబ్బతీసిన తీరు దారుణం కాక మరోటి కాదు. ప్రభుత్వం అంటూ ఒకటి ఉందన్న విషయం ఇప్పుడు ప్రజలకు అర్థం అవుతోంది. గత పదేళ్లుగా అసలు తెలంగాణ వచ్చిందా అన్న అనుమానం బుద్ది జీవులకే ఉండేది. ఇక్కడో ప్రభుత్వం ఉందా అన్న విషయం కూడా తెలియదు. ఓ నిరంకుశ ప్రభుత్వంలో మగ్గడం వల్ల అసలు తెలంగాణలో ఉన్నామా లేదా అన్న అనుమానాలు ప్రతి ఒక్కరికీ ఉండేవి. నిజానికి తెలవంగాణ వచ్చిందన్న సోయి కూడా లేకుండా పోయింది. ఎందుకు తెలంగాణ తెచ్చుకున్నామా అన్న అనుమానాలు ,భయాలు కలిగాయి. కెసిఆర్ అధికార దర్పం కోసం, ఆయన, ఆయన కుటుంబ విలాసజీవితం కోసం మనమంతా పోరాడామా అన్న భయం కలుగుతోంది. ఈ అనుమానాలను పటాపంచలు చేస్తూ ..రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా అడుగులు వేస్తున్న తీరు అభినందనీయం. ఎందుకుంటే ఇందుకోసం మనం ఓ పదేళ్లు చీకట్లో మగ్గాల్సి వచ్చింది. సిఎం రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నం లో ఉంటూనే గత ప్రభుత్వం తాలూకు

రేవంత్ రెడ్డి తెలిపారు. కెసిఆర్ అధికార దర్పానికి ఇది మచ్చుతునక మాత్రవే. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదా మనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉంటుందన్నారు. నిజంగానే ఇంతకాలం గోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెడుతూ వచ్చారు. అప్పులకుప్పగా తెలంగాణను అగాథంలోకి నెట్టారు. నిరంతర కరెంట్ పేరుతో ప్రజలను మోసం చేసి కరిమింగిన వెలగపండులా అప్పులను చూపారు. గడీల మధ్య ప్రజలకు దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపాక ..ప్రజాపాలన మొదలయ్యాక మళ్లీ గ్రామాల్లో హడావిడి మొదలయ్యింది. సచివాలయంలో జ్నలిస్టులకు ప్రవేశం కల్పించడం పెద్ద విజయంగానే చూడాలి. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని ప్రకటించిన మేరకు చర్యలకు ఉపక్రమించాలి. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదని చేసిన ప్రకటన కూడా నిఉద్యోగుల్లో భరోసా నింపేదిగా ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతా యన్న భరోసా కలిగింది.గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాక .6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నందున...ప్రజలు కూడా ప్రభుత్వాన్ని ముందుకు వెళ్లేందుకు అండగా నిలవాల్సి ఉంది. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజలకోసం వారి వద్దకు వెళ్తున్నది. ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటున్నారు. అన్నింటికి మించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు, ఫలితాల తరువాత ప్రకటించిన మేరకు వివిధ అంశాల మీద శ్వేతపత్రాలను ప్రకటిస్తూ జనాలకు వాస్తవాలను వెల్లడించడం ద్వారా ప్రజలకు వెల్లడించారు. వీటికి పోటీగా స్వేద పత్రాన్ని విడుదల చేసిన

వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ కారణంగానే ప్రతి నెలా ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటవ తేదీనే చెల్లించ లేని స్థితి. పిఆర్‌సి, కరువు భత్యం వాయిదాల పద్దతిలో చెల్లిస్తుండగా, సకాలంలో మంజూరు చేయకుండా సంవత్స రాల తరబడి నిలిపివేస్తున్నారు. ఇవన్నీ దాచిపెట్టి బ్రహ్మాండంగా చేశామని చెప్పుకోవడం గత పాలకుల పైత్యానికి పరాకాష్టగా చూడాలి. శ్వేతపత్రాలపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రకటనలపై ఎదురుదాడి చేసినా ఇప్పుడు నిజాలు దాగవు. ఆర్థిక పరిస్థితి ఇంతగా దిగజారలేదని ..చెప్పితే ప్రజలు నమ్మరు. అవన్నీ కూడా అధికారులు తయారు చేసి ఇచ్చినవే. గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి విద్యుత్ సంస్థలు, ఇతరులకు పెద్ద ఎత్తున బకాయి పెట్టింది. అప్పులు తెచ్చుకొనే అవకాశాలన్నింటినీ వాడుకొని కొత్తగా పుట్టకుండా చేసింది. వడ్డీ, అసలు వాయిదాలకే పరిమితంగా తీసుకొనే అప్పు సరిపోదు. రైతుబంధు పథకంలో పెద్ద రైతులకు మినహాయిస్తామని చెప్పినందున దాని వలన పెద్దగా మిగిలేదేమీ వుండదు. చేయాల్సిన అప్పులు చేసి..ఆస్తులు సృష్టించామంటే ఎవరు కూడా నమ్మరు. ఈ క్రమంలో ఫిబ్రవరిలోనే పా÷-లమెంట్ నోటిఫికేషన్ వస్తుందని చెబుతున్నారు. గనుక అప్పటి వరకు శ్వేత పత్రాలు, వాటి మీద చర్చ సాగుతుంటుంది. ప్రజల్లో కూడా ఆలచన వస్తుంది. కెసిఆర్ ప్రభుత్వం తన ఆడంబరం కోసం అప్పులు చేశారన్నది అక్షరసత్యం. కళ్లముందు కనిపిస్తున్న నిప్పులాంటి నిజం. విద్యుత్ సంస్థలకు బకాయిలు పెట్టినందుకు గత ప్రభుత్వాన్ని విమర్శించాల్సిందే. కాంగ్రెస్ అంత పెద్ద మొత్తాలను వెంటనే ఎలా తీరుస్తుందన్నది ప్రశ్న. ఉద్యోగులు వేతనాలు, పెన్షన్లు పెరిగేవే తప్ప తగ్గవు. వడ్డీల చెల్లింపు తప్పదు. ఇవన్నీ సరిదిద్దుకునేందుకు సమయం పట్టినా...తామంతా బ్రహ్మాండంగా చేశామన్న వారి బండారాన్ని బయటపెడితే తప్ప ..ప్రజలకు నిత్యం చేరవేస్తే తప్ప పాప పరిహారం జరగదు. మరోమారు ప్రజలు వారిని నమ్మి మోసపోకుండా చేయాల్సిందే.

# 2 వేల కోట్లతో ట్రైనింగ్ సెంటర్

హైదరాబాద్, : తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి 'టాటా' టెక్నాలజీస్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో సుమారు రూ.2 వేల కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు డిసెంబరు 30న సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎంతో చర్చించారు. రాష్ట్ర యువతకు ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు అమలు చేసేందుకు టాటా టెక్నాలజీస్ అంగీకరించింది. దాదాపు లక్ష మంది విద్యార్థులు పరిశ్రమల్లో ఉ ద్యోగాలు పొందేలా శిక్షణ అందించనుంది. టాటా సంస్థతో కలిసి ప్రభుత్వం పనిచేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెడతాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగం, ఉపాధితో పాటు సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన కోర్సులు తీసుకువస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల్లో ప్రస్తుతం ఉన్న కోర్సుల స్థానంలో ఆధునిక పారిశ్రామిక అవసరాలతో పాటు ఉద్యోగం, ఉపాధి లభించేలా శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ ఐటీఐల్లో రూ.2000 కోట్లతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు వచ్చింది. 22 స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులకు ప్రణాళిక రూపొందించిన టాటా టెక్నాలజీస్.. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఐటీఐ కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రతిపాదించింది. టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం చేసుకునేందుకు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించాం. యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్, ఐవోటీ, ఆధునిక సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, వీఆర్ అసిస్టెడ్ వెల్డింగ్, పెయింటింగ్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో నైపుణ్య శిక్షణను ప్రభుత్వ ఐటీఐల్లో టాటా సంస్థ అందిస్తుంది. వీటికి అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్‌తో పాటు ప్రతి ఐటీఐలో మాస్టర్ ట్రైనర్లను ఏర్పాటు చేస్తుంది. అయిదేళ్లపాటు ఈ ప్రాజెక్టును ఉచితంగా నిర్వహిస్తుంది. ఆధునిక సాంకేతిక వర్క్‌షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధి కల్పించేందుకు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా 22 కొత్త స్వల్పకాలిక, అయిదు దీర్ఘకాలిక కోర్సులను ఈ ప్రాజెక్టులో టాటా అందించనుంది. ఒప్పందం కోసం ఇప్పటికే కార్మికశాఖ టాటా సంస్థతో చర్చలు జరుపుతోంది' అని సీఎం తెలిపారు

# సంక్రాంతి నాటికి నామినేటెడ్ పోస్టులు

హైదరాబాద్, : త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆ దిశగా కసరత్తు జరుగుతుండగా? సంక్రాతి లోపే ఈ ప్రక్రియ పట్టాలెక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్?. జోష్ తో ముందుకెళ్తోంది. పార్టీ అధికారంలోకి రావటంతో? చాలా మంది నేతలు, కార్యకర్తలు నామినే టెడ్ పోస్టులపై ఆశలు పెంచుకుంటున్నారు. ఇప్పటేక్ వా ళ్లు?. ముఖ్య నేతల వద్ద ప్రతిపాదనలు కూడా పెట్టుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇప్పటికే దృష్టిపెట్టిన రాష్ట్ర నాయకత్వం?.ఢిల్లీ పెద్దలతో కూడా ప్రాథమికంగా చర్చలు జరిపింది. అయితే సంక్రాంతి లోపే ఈ పదవులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల భర్తీ కోలాహలం మొదలైంది.పదేండ్లుగా అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ? పార్టీ కోసం పనిచేసిన నేతలకు సంక్రాంతి కానుకగా నామినెటెడ్ పోస్టులు ఇవ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రస్తుతం రాష్ట్రంలో 50కి పైగా కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటికి తోడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలతో పాటు పలు స్థానాలకు ఉప ఎన్నికలకు జరిగేఅవకాశం ఉంది. ఇవే కాకుండా?ఆరు మినిస్టర్ బెర్త్ లు కూడా భర్తీ చేయాల్సి ఉంది. వీటన్నింటి నేపథ్యంలో?. పార్టీలోని సీనియర్ నేతలు వీటిపై ఫోకస్ పెట్టారు. గెలిచిన వారితో పాటు ఓడిపోయిన నేతలు కూడా వారి స్థాయికి తగ్గట్టుగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.ప్రధానంగా ఎమ్మెల్సీ పదవుల కోసం సీనియర్ నేతలు ఎక్కువగా పోటీ పడుతున్నారు. ఈ లిస్టులో చూస్తే? మధుయాష్కీగౌడ్, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, ఫిరోజ్ ఖాన్, అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, మైనంపల్లి, ప్రతాప్ రెడ్డి, జంగా రాఘవ రెడ్డి, పటేల్ రమేశ్ రెడ్డితో పాటు చాలామంది నేతలుఉన్నారు. ఇకఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే లుగా గెలిచిన మల్ రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి వారు మంత్రి పదవులపై కన్నేశారు.ఇక పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ చాలా ఏళ్లుగా పార్టీ కోసమే పని చేస్తున్న నేతలు, కార్యకర్తలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్యారాచూట్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వకుండా?. పార్టీ కోసమే నిరంతరం పని చేసిన వారిని గుర్తించే అవకాశం ఉంది. అంతేకాకుండా?. నామినెటెడ్ పదవుల్లో అమరవీరుల కుటుంబాలకు కూడా అవకాశం ఇవ్వొచ్చని తెలుస్తోంది. ఇదిలా ఉంటే? గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులకు ప్రొఫెసర్ కొదండరామ్ తో పాటు ప్రముఖ కవి అందె శ్రీ పేర్లను కూడా కాంగ్రెస్ సర్కార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం.కీలకమైన ఈ పదవులన్నీ ఈ సంక్రాంతి లోపే పూర్తి చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల మేరకు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ? నేతలకు గుర్తింపునిస్తే మరింత ఉ త్సాహంతో పని చేసే అవకాశం ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోందంట..! మొత్తంగా చూస్తే నామినేటెడ్ పదవులు దక్కించు కునే నేతలెవరో త్వరలోనే తేలిపోనుంది?!

# పురాతన మండపాలకు జీర్ణోద్ధరణ

**అలిపిరి మండపం కోసం ఆర్కియాలజీకి రాసాం మార్పులు చేస్తే తప్పేమిటన్న ఇవో ధర్మారెడ్డి**

తిరుమల, : పురాతన మండపాలు శిథిలావస్థకు చేరుకుంటే మరమ్మతులు చెయొచ్చని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కూలిపోయే పరిస్థితి ఉంటే జీర్ణోద్ధరణ చెయ్యడంతో పాటు భక్తులకు అనువుగా మార్పులు చేయొచ్చన్నారు. దేశంలో చాలా ఆలయాల నిర్మాణాలు టీటీడీలో వేద విద్య అభ్యసించిన విద్యార్థుల సూచన మేరకు నిర్మిస్తున్నారని తెలిపారు. అలాంటిది టీటీడీలో పురాతన మండపాల శిథిలావస్థకు చేరుకుంటే మరమ్మతులు చెయ్యకూడదా అని ప్రశ్నించారు. అలిపిరి పాదాల మండపం వద్ద శిథిలావస్థకు చేరుకున్న మండపం పునర్నిర్మాణం కోసం ఆర్కియాలజీ అఫ్ ఇండియాకు ఇప్పటికే పలుమార్లు లేఖలు రాశామన్నారు. కడప జిల్లా సోమనాథ స్వామి ఆలయంలో గోడ కూలితే మరమ్మత్తుల కోసం ఆర్కాలజీ అఫ్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ స్పందన లేదన్నారు. కొందరు రాజకీయ దురుద్దేశంతో గందరగోళం సృష్టించడం వల్ల అలిపిరి వద్ద మండపం పునర్నిర్మాణం ఆగిందని టీటీడీ ఈవో వెల్లడించారు. శేషాచల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల ద్వారా జంతు కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రూ.3.5 కోట్లతో ఆధునాతన కెమెరాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కెమెరాల ఏర్పాటుతో జంతు కదలికలను వెంటనే గుర్తించవచ్చని టీటీడీ ఈవో ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కుని డిసెంబర్ 23 నుంచి పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలను టీటీడీ తెరిచే ఉంచింది. వైకుంఠ ద్వారం గుండా గత పది రోజులుగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పదిరోజుల్లో వైకుంఠ ద్వారాల గుండా స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య, హుండీ ఆదాయ వివరాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచిన 10 రోజుల్లో దాదాపు 6లక్షల 47వేల 452 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని ఈవో తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా 40వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారన్నారు. అలాగే శ్రీవారి హుండీ ద్వారా రూ.40.10 కోట్లు ఆదాయం లభించిందని చెప్పారు. 17.81 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని.. 35.60 లక్షల లడ్డులను భక్తులకు విక్రయించినట్లు తెలిపారు. 2లక్షల 13వేల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు.

# ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి



**– ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీ లోని 19వ వార్డు అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను ప్రతిరోజు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడా నికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, వార్డు సభల్లో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి కార్పొరేట్ కు ధీటుగా విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి తమ పిల్లలని పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. మన పిల్లల అభివృద్ధి కోసం మనం బాధ్యత తీసుకోవాలని, వారి చదువుపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కొంత సమయం పిల్లలు చదువుకునేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు దరఖాస్తులు సమర్పించిన తరువాత వారికి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో తెలియజేస్తూ అందిస్తున్న రశీదును కలెక్టర్ పరిశీలించి, సదరు రశీదును జాగ్రత్తగా భద్ర పర్చుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మునిసిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పంపిన మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కూడా కేసు నమోదు చేయనున్నారు. డిసెంబర్ 23వ తేదీ అర్ధరాత్రి బీఎండబ్ల్యూ కారును నడుపుతున్న షకీల్ కుమారుడు.... అతివేగంతో వచ్చి ప్రజా భవన్ ఎదుట ఉన్న బారికేడ్లను ఢీ కొట్టాడు. ఆ సమయంలో కారులో ఇద్దరు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్నట్లు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు పోలీసులు వెల్లడించారు. నిజానికి కారు నడిపింది మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు అయినా అతడిని తప్పించి కారులో ఉన్న మరో యువకుడిపై కేసు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. షకీల్ కుమారుడు సోహెల్‌కు బదులుగా కారులో ఉన్న మరో యువకుడు అబ్దుల్ అసిఫ్ కారును డ్రైవ్ చేసినట్లుగా కేసు నమోదైంది. దీంతో అతడిని పోలీసులు రిమాండ్‌కు పంపారు. కాగా గతంలోనూ సోహెల్ పలు రోడ్డు ప్రమాదాలకు కారణమైనట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి.



హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి జనవరి2: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలనను సందర్శించినట్లు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సరోజన. మండలంలోని పందిళ్ళ కుచన పల్లి హుస్నాబాద్ పట్టణంలోని బీజే కాలనీ పాత ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లలో సందర్శించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో అధికారులు ప్రతి ఒక్కరి డాటా ఎంట్రీ చేయాలని ఇందుకు అంగన్వాడీలను ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకొని దర్యాప్తు పూర్తిచేయాలని అన్నారు. అలాగే సమయపాలన పాటించి దరఖాస్తుదారులకు ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని వారికి సూచించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో ఏ ఇబ్బందులు లేకుండా ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. వీరి వెంట అంగన్వాడి వార్డ్ ఆఫీసర్లు ఆశ మండల అధికారులు పాల్గొన్నారు




హైదరాబాద్, యదార్థవాది జనవరి2: సచివాలయంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి బృందం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు. రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై చర్చించారు. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకారమందిస్తామని కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులు వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు వనరుల మంజూరు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ దృష్టికి తీసుకొచ్చిన అంశాల్లో 16వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలన్నారు. ఆరోగ్యం విద్యలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయింపు పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని అంగీకారం తెలిపారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంబించాలని నీతి ఆయోగ్ సూచించడం జరిగింది. అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్ మరియు నమామి గంగే వంటి ప్రోజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించాలని కోరారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు. హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భాగస్వామ్యంతో కలసి పనిచేయాలని నిర్ణయం. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్ర భాగస్వామ్యం కావాలని నీతి ఆయోగ్ కోరింది. నిర్మాణాత్మక మద్దతు మరియు సహకారం నీతి ఆయోగ్ కు అందిస్తామని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు సమావేశములో నీతిఆయోగ్ నుండి వైస్ చైర్మన్ సుమన్ కుమార్ మెంబెర్ విజయ కుమార్ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ డైరెక్టర్ అభినేష్ దాష్ ముత్తు కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ లను ఓడించాలి.

## ఆ రెండు పార్టీలకు తెలంగాణపై ప్రేమ లేదు

## ప్రజలకిచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనుకడుగు

## కృతజ్ఞత సభలో మాజీ మంత్రి హరీష్ రావు



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి జనవరి2: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి హరీష్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలు బిజెపి కాంగ్రెస్ పట్టవని కెసిఆర్ కు రైతుల మీద ఉన్న ప్రేమ కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. 4వేల పెన్షన్ ఇస్తామన్నారు ఇచ్చారా అని నిలదీశారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ అని 6 గ్యారంటీలపై ప్రశ్నిస్తుంటే తొందరెందుకు అని కాంగ్రెస్ నేతలు ఏం చెప్పారు అదే తాము అడుగుతున్నామని అన్నారు. మంగళవారం దుబ్బాకలో టిఆర్ఎస్ కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దు అని ఇది మనకు ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదని తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీ రామ రక్ష లాంటిదని ఎన్నో విజయాలు అపజయాలు మనకు తెలుసు బి ఆర్ ఎస్ లేకుంటే తెలంగాణ లేదని కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రావడానికి ఒకటి కాదు రెండు కాదు వందల హామీలు ఇచ్చారని అన్నారు. మనమందరం ప్రజలతో కలిసి మెలిసి ఉందామని తెలుసు తెలియకో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందామని భవిష్యత్తు మనదే కార్యకర్తలు అధైర్య పడవద్దని త్వరలో కచ్చితంగా ప్రజలు మనల్ని ఆదరిస్తారని ఇప్పటికే ప్రజల్లో ఆలోచన మొదలైందని రెడ్డి జాతీయ పార్టీలకు కేంద్రంలో అధికారం కావాలి తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్ష పట్టదని అన్నారు. రేపు పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు మోడీనే కోరుకుంటున్నారు

కరీంనగర్, యదార్థవాది జనవరి2: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోదీ వర్సెస్ రాహుల్ గాంధీ అనే నినాదంతో జరగబోతున్నాయని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఏ సంస్థ సర్వే చేసినా 80 శాతానికిపైగా ప్రజలు మోదీనే మళ్లీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ లేని భారత్ ను ప్రజలెవరూ ఊహించుకోవడం లేదన్నారు. తెలంగాణలో బీజేపీ 8 నుండి 12 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్దిక పరిస్థితులు బాగోలేవన్నారు. ఉద్యోగుల జీతాలకు కూడా పైసల్లేవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలతో సహా.. కొత్తగా ఇస్తున్న హామిల అమల సంగతి దేవుడెరగని చెప్పారు. తెలంగాణలోనూ ఈసారి పార్లమెంట్ ఎన్నికలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ మూడోవ స్థానానికి పడిపోవడం ఖాయమన్నారు. పొరపాటున ఎవరైనా బీఆర్ఎస్ కు ఓటేస్తే అది డ్రైనేజీలో వేసినట్లేనని చెప్పారు. గల్లీలో ఢిల్లీలో అధికారంలో లేని బీఆర్ఎస్ ఒకవేళ ఆ పార్టీ ఎంపీలు గెలిచినా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు బండి సంజయ్ . బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి అదనపు నిధులు తెస్తామని హామి ఇచ్చారు. ఎన్నికల్లో కష్టపడ్డ వారికే స్థానిక సంస్థల టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ లో అతి త్వరలో 20 వేల మందితో క్షేత్రస్థాయి కార్యకర్తల సమ్మేళనం ఉంటుందని సంజయ్ తెలిపారు. బిజేపీ ముఖ్య నేతలతో ఎంపీ బండి సంజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. త్వరలో 20 వేల మందితో క్షేత్రస్థాయి కార్యకర్తల సమ్మేళనం నిర్వహిస్తామని చెప్పారు.

రాజధాని చేసిమోసం చేశారని, పూర్తిస్థాయి రాజధాని చేసివుంటే బాగుండేదన్న అభిప్రాయం నేటికీ ఉంది. కర్నూలులోనే రాజధాని ఎందుకు ఉండకూడదన్న భావనలో సీమప్రజలు ఉన్నారు. తొలి ఆంధ్రాకు కర్నూలు రాజధానిగా ఉన్నదందున ఇప్పుడు వివాదాల నేపథ్యంలో ఇక్కడే రాజధాని రావాలన్న డిమాండ్ వచ్చింది. అయితే ఐదేళ్ల పుణ్యకాలం గడచిపోతున్నది. మూడు రాజధానుల పేరుతో మభ్య పెట్టే బదులు శ్రీబాగ్ ఒడంబడిక మేరకు కర్నూలును పూర్తిస్థాయి రాజధానిగా చేసివుంటే సీమ అభివృద్ధికి బాటలు పడేవి. లేదా వైజాగ్‌ను రాజధాని చేసినా ఈపాటికి అక్కడా అభివృద్ధి జరిగి వుండేది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి కర్నూలు రాజధాని అయిం ది.1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడడంతో హైదరాబాద్ రాజధాని నగరమైంది. అప్పుడెలాగూ సాధ్యం కాలేదు కనక మళ్లీ కర్నూలుకు రాజధాని భాగ్యం కలిగించడం ద్వారా విశాల ప్రయోజ నం చేకూర్చాలన్న డిమాండ్ వచ్చింది. దీంతో వెనకబాటు నిర్మూలన జరుగుతుందని ఆశిస్తున్నారు. సీమ నాయకులు అనేకులు తాజాగా చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ప్రజల మనోగతం అర్థం చేసుకోవ చ్చు. విశాలాంధ్ర రాష్ట్రంగా అరవై య్యేళ్ళకు పైగా కొనసాగిన ఆంధ్రప్రదేశ్ విభజనతో తెలుగునేల రెండుగా విడిపోయాక కర్నూలు వాసుల్లో మళ్లీ పాత డిమాండ్ తెరపైకి వచ్చింది. కేవలం హైకోర్టు ఏర్పాటుతో తమను మరోమారు మభ్యపెట్టే ప్రయత్నాల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోస్తాంధ్రలోని తొమ్మిది జిల్లాలు, రాయలసీమలోని నాలుగు జిల్లాలు ఉన్నాయి. సమైక్యాంధ్ర ఉద్యమం జరిగిన రోజుల్లో రాయలసీమ ప్రజలు తమ సొంత లాభాల గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. తెలుగు ప్రజలంతా సమైక్యంగా ఉంటూ వెనుక బడిన ప్రాంతాలు అభివృద్ధి



చెందాలని ఉద్యమించారు. సీమ ప్రయోజనాల కోసం గొంతెత్తి ఉ ంటే సీమ వాసులకు ఈ దుస్థితి ఉండేది కాదు. పోలవరం లాగా రాయలసీమ డిమాండ్లన్నీ విభజన బిల్లులోనే అధికారికంగా వచ్చి ఉండేవి. రాజధాని, సాగు జలాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, మౌలిక వసతులు తదితర అనేక అంశాలపై వారు ఇంతకాలం మౌనంగా ఉన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. రాయలసీ మలోనే రాజధాని అంటూ గళం విప్పుతున్నారు. కాదంటే ప్రత్యేక సీయమ అన్న నినాదాం కూడా వచ్చింది. నీరు, భూమి, అటవీ ప్రాంత వినియోగం, సహజ వనరులు, రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధికి గల అవకాశాలు, రవాణా సౌకర్యాలు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం తదితర అంశాలను వీరు ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మించే ప్రాంతంలో మనుగడలో ఉండే వ్యవసాయ క్షేత్రాలకు నష్టం వాటిల్ల కుండా, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలకు గురికాకుండా, పర్యావరణానికి హానికరం కాకుండా ఉండేలా అవకాశాలు సీమలోనే ఎక్కువన్న బావన ఉంది. కేవలం భౌతిక, సాంకేతికమైన అంశాల ఆధారంగానేకాక, చారిత్రక, ప్రాంతీయ తదితర సామాజిక అంశాల ఆధారంగా కూడా రాజధాని ఎంపిక జరిగితే మంచిదని అంటున్నారు.

తుంగభద్ర, కృష్ణా జలాల నుంచి రాయలసీమలోని ఏ ప్రాంతానికైనా, తాగు, సాగునీటిని ఎంతైనా సరఫరా చేయవచ్చు. సీమ భూభాగంలో పాతికవంతు ఉన్న అటవీప్రాంతాల్ని వినియోగించు కోవచ్చు. సాగులోని వ్యవసాయ భూములకు ఏ మాత్రం నష్టం వాటిల్ల కుండా ఎవరికీ ఇబ్బంది లేకుండానే ప్రైవేటు, ప్రభుత్వ భూములను వేల ఎకరాలు సేకరించవచ్చు. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల మధ్యన మరో మహానగరంగా రాజధానిని విస్తరింపజేయవచ్చని ఈ ప్రాంత నేతల డిమాండ్‌గా ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర భూకంపాలు రావటానికి అవకాశాలు ఉన్నాయని భూగర్భ శాస్త్ర నివేదికలు చెబుతున్నాయి. అలాంటి చోట రాజధాని నిర్మించి బిక్కుబిక్కు మంటూ బతుకీడ్చటం కంటే కర్నూలు అందుకు తగిన నేల అని స్థానిక నేతలు వాదిస్తున్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే రాయలసీమలో రాజధాని కృష్ణ, తుంగభద్ర జలాల్లో ప్రధానవాటా, విశ్వవిద్యాలయాలు, శాసనసభలో సమప్రాధాన్యం తదితర అనేక అంశాలపై ఆంధ్ర రాయలసీమ పెద్ద మనుషుల మధ్య పరస్పర నమ్మకం, విశ్వాసం ఆధారంగా ఒప్పందం జరిగింది.

పోతే..దానిని ఇప్పుడు జగన్ తన ఐదేళ్ల పాలనలో పూర్తిగా నష్టపరిచారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. ఎన్నో అడుగులు పడ్డ ఎపిని జగన్ 20 ఏళ్ల వెనక్కి తీసుకుని వెళ్లారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా జగన్ అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్దాలు చెబుతున్నారని అంటూ మాజీ మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ.1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ.64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్దాలు చెప్పడం ఆయనకే చెల్లిందని అయ్యన్నపాత్రుడు విమర్శించారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయని విమర్శించారు.

## గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలు



పెద్దపల్లి ప్రతినిధి: మండలంలోని అందుగులపల్లి గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలను పంపిణీ చేశారు. యుగాల చరిత్ర గల రామాలయం ప్రారంభోత్సవ దశలో గ్రామంలోని కుటుంభాలకు రాముల వారి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారే శారదా శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇట్యాల లక్ష్మయ్య, ఇట్యాల అనిల్, సిలారపు అనిల్, హరీష్, దామ అనిల్, సదయ్య, కేశవేణి హరీష్, నక్క సంతోష్, అడవాల రమేష్, పింజర్ల పవన్, పింజర్ల హరీష్,నక్క రాజేష్, ఆరె గణేష్, సిద్ధగట్టయ్యలు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఛైర్మన్‌గా బలరామ్ నాయక్..

### హర్షం వ్యక్తం చేస్తున్న సింగరేణి కార్మికులు



కమాన్ పూర్ జనవరి 2.: సింగరేణి సంస్థ ఛైర్మన్ గా బలరామ్ నాయక్ కు ప్రభుత్వం నియమించింది. సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ పదవి కాలం ముగియడంతో జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయన స్థానంలో బలరాం నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం బాలరామ్ నాయక్ సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ గా ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బలరాం నాయక్ సింగరేణి ఫైనాన్స్ అండ్ వెల్ఫేర్ బాధ్యతలతో పాటు సీఎండీగా అదనపు బాధ్యతలు తీసుకోనున్నారు. శ్రీధర్ 2015 జనవరి 1 నుంచి సింగరేణి సీఎండీగా ఉన్నారు. సింగరేణి చరిత్రలో 9 ఏళ్ల పాటు సుధీర్ఘంగా కొనసాగిన సీఎండీగా రికార్డు సాధించారు.

శ్రీధర్ హయాంలో సింగరేణి అనేక విజయాలు సాధించడంతో విమర్శలు కూడా ఎదుర్కొంది. కేంద్రం శ్రీధర్ వ్యవహార శైలిపై అభ్యంతరం వ్యక్తం చేసినా శ్రీధర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అతన్ని కొనసాగించింది. బలరాం నియామకం పట్ల సింగరేణి సంస్థ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సెంట్రల్ కమిటీ సభ్యుడు అంబేద్కర్ అవార్డు గ్రహీత ఇరుగు రాళ్లశ్రీనివాస్ గంగారపు వెంకటేశ్వర్లు ఇవి చవాన్ కుమార్ బత్తుల శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

# అన్నా, చెల్లెళ్ల మధ్య పొలిటికల్ వార్



విజయవాడ, : జగనన్న వదిలిన బాణం షర్మిల. 2012లో మరో ప్రజా ప్రస్థానం పేరుతో జరిగిన పాదయాత్రలో షర్మిల పదే పదే వల్లె వెసిన డైలాగ్ ఇది. ఆ బాణం ఇప్పుడు అటు ఇటు తిరిగి జగనన్న మీదకే రావడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తి పరిణామంగా చెప్పవచ్చు. తను విడిచిన బాణం తన మీదకే రావడం నిజంగా జగన్ కు మింగుడు పడని విషయమే. అయితే ఏపీ రాజకీయల్లో తిరిగి అడుగుపెటుతున్న తరుణంలో షర్మిల రాజకీయ నిర్ణయం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూద్దాం.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల చేపట్టిన మరో ప్రజా ప్రస్తానం పాదయాత్ర ఓ రికార్డు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 3,800 కిలోమీటర్లు నడిచిన మహిళగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకుంది. ఏపీ రాజకీయాల్లో వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున కీలక పాత్ర పోషించిన షర్మిల. ఆ తర్వాత అన్న జగన్ తో ఏర్పడిన రాజకీయ, కుటుంబ పరమైన విబేధాల కారణంగా తెలంగాణలో తన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు సిద్ధమయింది. జులై 8, 2021న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించింది. తెలంగాణలో ఉద్యమ పార్టీగా పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను, ఆ పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ సభలు, సమావేశాలు, ప్రెస్ మీట్లు పెట్టడం జరిగింది. తెలంగాణలో పాద యాత్ర నిర్వహించారు. చాలా చోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు, వైఎస్ఆర్టీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. దీంతో పోలీసులు ఆ యాత్రకు బ్రేక్ వేశారు. తెలంగాణలో దూకుడైన రాజకీయాలు చేసేందుకు షర్మిల ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. పరుష పదజాలంతో అప్పటి సీఎం కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. కాని 2023 ఎన్నికల్లో అనూహ్యమైన నిర్ణయాన్ని షర్మిల తీసుకున్నారు. తమ పార్టీ పోటీ చేస్తే ఓట్లు చీలి బీఆర్ఎస్ పార్టీకి లాభం చేకూరుతుందని అందుకే పోటీ చేయబోమని చెప్పిన షర్మిల కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. దీంతో వైఎస్ఆర్ టీపీ పార్టీ నేతలు , కార్యకర్తలు కొందరు ఆ పార్టీని వీడి వివిధ పార్టీల్లో చేరారు. అప్పటి వరకు తమను తిప్పించుకుని తీరా ఎన్నికల సమయంలో నట్టేట ముంచారంటూ నాయకులు విమర్శించారు. చివరకు షర్మిల తన నిర్ణయానికి గాను పార్టీ నేతలకు, కార్యకర్తలకు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.తెలంగాణలో వైఎస్ఆర్ టీపీ ప్రభావం ఏ మాత్రం లేదని తెలిసి ముందుగానే షర్మిల కాడి వదిలేశారా అన్న చర్చ నేడు సాగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓవైపు బలంగా ఉంటే, కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అనూహ్యంగా బలోపేతం అయింది. బీఆర్ఎస్ కు ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ అవతరించింది. బీజేపీ తన బలం మేరకు సీట్లు గెల్చుకునే దిశగా ఎన్నికల నాటికి అడుగులు వేస్తున్నాయి. ఈ తరుణంలో ఒంటరిగా పోటీ చేసి ఒక్క సీటు గెల్చుకోకపోతే పార్టీ దుకాణం మూయాల్సిన పరిస్థితి. పాలేరులో పోటీ చేస్తానని ప్రకటించిన షర్మిల అక్కడ గెలవకపోతే పార్టీ అధ్యక్షురాలిగా తన నాయకత్వంపై ఎవరికీ నమ్మకం లేని పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్ తో పొత్తు ఉంటే కనీసం పాలేరులో పోటీ చేసి గెలవచ్చు అనుకున్న వైఎస్ ఆర్టీపీ అధినేతకు, తెలంగాణ కాంగ్రెస్ నేతలు పొత్తు పెట్టుకోవడానికి అభ్యంతరాలు చెప్పడంతో తన పార్టీతో పాటు తాను ఎన్నికల బరి నుండి తప్పుకుని, కాంగ్రెస్ కు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తన పార్టీని తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయించినా, తాను స్వయంగా పాలేరులో పోటీ చేసి ఓడిపోయినా ఆ తర్వాతి ఎన్నికల ఫలితాలు తనకు రాజకీయ సమాధి కట్టే అవకాశాలు ఉ ండటం తోనే కాంగ్రెస్ కు మద్ధతు ఇచ్చి ఎన్నికల పోటీ నుండి విరమించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం షర్మిలతో జట్టు కట్టేందుకు సిద్ధపడకపోవడం, రానున్న రోజుల్లో షర్మిల పాత్ర తెలంగాణలో ఉండటం, పార్టీకి నష్టదాయకమని తెలంగాణ నేతలంతా ముక్తకంఠంతో కాంగ్రెస్ అధిష్టానానికి చెప్పడంతో షర్మిల తన రాజకీయ భవిష్యత్తు విషయంలో అయోమయంలో పడిందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణలో షర్మిల రాజకీయాలకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అడ్డు చెప్పడంతో కాంగ్రెస్ అధిష్టానం తన వ్యూహాన్ని మార్చింది. తెలంగాణలో కాకుండా ఏపీ రాజకీయాల్లో షర్మిలను దింపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అధిష్టానం షర్మిలను కూడా ఒప్పించింది. తెలంగాణలో పార్టీని వీలినం చేసి, ఏపీలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో ప్రభావం చూపింది. ఇక తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ ప్రభావం ఏపీపైన ఎంతో కొంత ఉంటుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. అందుకు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిలను బరిలోకి దింపి కాంగ్రెస్ ను బలోపేతం చేయాలన్న వ్యూహంతో పార్టీ షర్మిలను దగ్గరకు తీసుకుంటుందని ఏపీ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వై.ఎస్ బొమ్మతో రాజకీయాలు చేస్తోన్న జగన్ ను అడ్డుకోవాలన్నా, టీడీపీ-జనసేన వంటి పార్టీలను ఎదుర్కోవాలన్నా కాంగ్రెస్ కు వై.ఎస్ కుమార్తెగా షర్మిల పని చేస్తుందన్నది కాంగ్రెస్ యోచన. అందుకే పీసీసీ చీఫ్ బాధ్యతలు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.రాజకీయాల్లో భాగంగా షర్మిల చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. తాను తెలంగాణ కోడల్ని అని పుట్టి పెరిగింది హైదరాబాద్ లోనే అని, తాను తెలంగాణ పక్షపాతినని చెప్పుకున్న తీరు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో షర్మిల ప్రయాణానికి ఆటకం అవుతుందేమో అన్న భయం కాంగ్రెస్ వర్గాల్లో ఉంది. అంతే కాకుండా తాను తెలంగాణ ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తానని చెప్పడం, పోలవరం అయినా, పులిచింతల అయినా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతానని వ్యాఖ్యానించడం జరిగింది. ఇప్పుడు ఏపీ ప్రజలకు తాను ఏపీ ప్రయోజనాల కోసం పోరాడతానని ఎలా చెప్తుందన్న ప్రశ్నలు తలెస్తుతున్నాయి. అంతే కాకుండా వైఎస్ ఆర్టీ పీ ఏర్పాటు సమయంలో తన అన్న పార్టీకి వ్యతిరేకంగా చంద్రబాబు పోరాడుతున్నారని, కేసీఆర్ కు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అప్పుడు చంద్రబాబును పొగుడుతూ మాట్లాడటం, ఇటీవల లోకేష్ కు క్రిస్మస్ కానుకలు పంపడంతో షర్మిల తీరు ఏంటో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జగన్ కు వ్యతిరేకంగా చంద్రబాబుకు మద్ధతుగా రాజకీయాలు ఉంటాయా అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీలో కాంగ్రెస్ జీరో అయింది. ఆ పార్టీలోని నేతలంతా వైఎస్ ఆర్సీపీ పార్టీలో చేరారు. మరి కొందరు టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లన్నీ జగన్ వెంట తరలి వెళ్లాయి. 2014 నుండి ఇప్పటి దాకా ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ ఉనికే లేని పరిస్థితి. ఈ క్రమంలో జగన్ టార్గెట్ గా కాంగ్రెస్ షర్మిలను దింపుతుందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. టీడీపీ ఓటు బ్యాంకు టీడీపీకి ఏలానో ఉంది. కాంగ్రెస్ కు తిరిగి లీడర్లు, క్యాడర్, ఓటు బ్యాంకు తరలి రావాలంటే అది జగన్ పార్టీ నుండే అని విశ్లేషిస్తున్నారు. ఇదే టార్గెట్ గా షర్మిల పని చేయనుందని... ఇది టీడీపీ పార్టీకి లాభిస్తుందని విశ్లేషిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా జగన్, కుమార్తెగా షర్మిల ఏపీలో చేసే రాజకీయాలు ఎలా ఉంటాయన్న ఆసక్తి ఇప్పుడు సర్వత్రా నెలకొంది. అన్న చెల్లెళ్ల పోరాటం టీడీపీకి లాభిస్తుందని విశ్లేషిస్తున్నారు. ఈ ఎన్నికల్లో షర్మిల రాకతో కాంగ్రెస్ కు లాభిస్తుందా లేదా అన్నది పక్కన పెడితే వైఎస్సార్ కుమార్తెగా షర్మిల చేసే ప్రచారం ఎంతో కొంత వైఎస్ ఆర్సీపీకి నష్టం చేకూర్చుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా జగనన్న విడిచిన బాణం తిరిగి జగన్ మీదకే రావడం మాత్రం వైచిత్రమనే చెప్పాలి. ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్న పార్టీని,సీఎంగా ఉన్న వ్యక్తినే టార్గెట్ చేసి మాట్లాడాల్సి ఉంటుంది. ఈ తరుణంలో తన అన్నపై ఎలాంటి ఆరోపణలను షర్మిల సంధిస్తుంది. దానికి జగన్ కౌంటర్ ఎలా ఉ ంటుందన్న అంశంపైన చర్చ సాగుతోంది. రానున్న రోజుల్లో అన్న చెల్లెళ్ల పొలిటికల్ వార్ రాజకీయంగా ఉంటుందా..లేకా వ్యక్తిగత పోరుగా మారుతుందా వేచి చూడాల్సిందే. ఓవైపు జగన్...మరో వైపు చంద్రబాబు... మధ్యలో పవన్ కళ్యాణ్, ఇప్పుడు షర్మిల వీరి మధ్య ఎన్నికల రాజకీయం ఈ దఫా రంజుగా మారతాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి, నియోజకవర్గ పోలీసులు

పెద్దపల్లి ప్రతినిధి: పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామణ రావుకు నియోజవర్గ పోలీసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి ఏసీపి ఎడ్ల మహేష్ తో పాటు సిఐలు అనిల్ జగదీష్ లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు అందించారు వారి వెంట నియోజకవర్గ ఎస్ఐలు ఉన్నారు.



యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక RNI/TELTEL01949/2020 బుధవారం 03-02- 2024



ఖమ్మం రాజకీయాల్లో

# కాంగ్రెస్ హవా

## ఎంపి ఎన్నికల్లోనూ అనుకూలంగా పరిస్థితి అడ్రస్ లేకుండా పోయిన బిఆర్ఎస్

ఖమ్మం, : ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు అంతా కాంగ్రెస్ హవా అని తేలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతోంది. జిల్లాలో గతంలో మాజీమంత్రి పువ్వాడ హవా కొనసాగించారు. తనకు తిరుగులేదని ధిక్కరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను పక్కన పెట్టారు. ఇప్పుడు ఇక పువ్వాడకు రాజకీయంగా ఎలాంటి పరపతి లేదనే చెప్పాలి. ఉమమడి జిల్లాలో ఇప్పుడు ముగ్గురు మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ బలంగా ఎదిగింది. ఇదంతా పువ్వాడ నిరంకుశ విధానాల కారణంగా జరిగిందన్నది అక్షరసత్యం. పార్లమెంటరీ పార్టీనేత నామా నాగేశ్వర రావు కూడా పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. గత ఎన్నికల్లో అన్నింటా బిఆర్ఎస్ విజయంతో పువ్వాడ బలం పెంచుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌కుమార్ ఒక్కరే గెలుపొందినప్పటికీ.. ఆ తర్వాత నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వైరా స్వతంత్ర ఎమ్మెల్యే, సత్తుపల్లి టీడీపీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ లో చేరడంతో జిల్లాలో బిఆర్ఎస్ బలం ఏడుకు చేరింది. దీంతో ఇక అన్ని ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులు లేరన్న ధోరణిలో పట్టు సాధించారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటును కూడా బిఆర్ఎస్ గెలుచుకోలేదు. దీంతో పార్లమెంట ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అడ్రస్ గల్లంతు కానుంది. దీని ప్రభావం పక్కనున్న మానుకోటపైనా పడనుంది. కాంగ్రెస్ నుంచి మరోమాఉ రేణుకాచౌదరి రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో బీజేపీ ప్రభావం చూపక పోయినప్పటికీ.. బలపడేందుకు ప్రయత్నాలు వేగిరం చేసింది. గతంలో అనేక పర్యాయాలు ప్రయత్నించినా ఆశించిన రీతిలో ఆ పార్టీ బలం పుంజుకోలేక పోయింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అయినా సత్తా చాటాలని చూస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ పరోక్షంగా, ప్రత్యక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో బిఆర్ఎస్ పార్టీ మరింత దెబ్బతిన్నది. కమ్యూనిస్టులు పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టినా.. అనుకున్న విధంగా రాణించలేకపోయాయి. అయితే కొత్తగూడెంలో సిపిఐ నేత కూనంనేని గెలవడంతో పాటు, సింగరేణి ఎన్నికల్లో సత్తా చాటడంతో ఆశలు చిగురించాయి. భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటూ బలం పెంచుకునే దిశగా సిపిఐ అడుగులు వేస్తోంది. గతంలో పంచాయతీ ఎన్నికల నుంచి మండల, జిల్లాపరిషత్, లోక్‌సభ ఎన్నికల వరకు టీఆర్ఎస్ వరుస విజయాలు సాధించింది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి ఒకరి తర్వాత ఒకరుగా కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్ డీలాపడ్డా తమ సత్తా కూడా చాటుతామని అనుకున్నారు.

ఇప్పుడు వీరంతా తెరమరుగు అయ్యారు. వామపక్షాల విషయానికి వస్తే.. సీపీఎం, సీపీఐ, ఎన్డీ ప్రజాపోరాటాల్లో ముందున్నా.. ఎన్నికల్లో వెనుకబడ్డాయి. ప్రజాపోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ బలంగా నమ్మి ముందుకు సాగింది. కాంగ్రెస్‌తో పొత్తుకూడా కలసి వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధరలు మొదలు అనేక సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను చేసింది. తమకు అసెంబ్లీలో బలం లేకున్నా ప్రజల్లో మాత్రం విశ్వాసం చెక్కు చెదరలేదనినిరూపించుకుంది. సిపిఎం మాత్రం ఒంటిరి పోరుతో చతికిల పడింది.

# కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స



కరీంనగర్ ప్రతినిధి జనవరి 2: ఉత్తర తెలంగాణలో ప్రధాన పట్టణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో రీచ్ హాస్పిటల్ మరొకసారి అరుదైన శస్త్ర చికిత్సలకు వేదికగా మారింది. వివరాలలోకి వెళితే మల్యాల మండలానికి చెందిన పోచంపల్లి రాజ మల్లయ్య అనబడే 68 సంవత్సరాల వృద్ధుడు గత కొంతకాలంగా చాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్న సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్లోని కార్డియో తురాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ దంగేటి గారిని సంప్రదించగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తన గుండెలోని ప్రధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడం జరిగిందని పి.టి.సి.ఏ మరియు స్టెంటింగ్ ద్వారా ఫలితాలు అంతగా ఆశాజనకంగా ఉండవని ఓపెన్ హార్ట్ సర్జరీ అనగా సి.ఏ.బి.జి. సిఫార్సు చేయడం జరిగింది. రోగి యొక్క వయస్సు దృష్టియా మొదట కుటుంబ సభ్యులు సి.ఏ.బి.జి లాంటి పెద్ద సర్జరీలకు మరియు రోగి యొక్క చాతిని పూర్తిగా కత్తిరించి, తెరిచి గుండెపై నిర్వహించే బైపాస్ గ్రాఫ్టింగ్ కు గల కొన్ని అనివార్యమైన దుష్పరిణామాలు వైద్య పరంగా ఉన్న ఎడల రోగికి కుటుంబ సభ్యులు సుముఖత ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించడానికి తెలుపలేదు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ దంగేటి గారు మిక్స్ (మినిమల్ ఇన్వాసివ్ కార్డుయోతురాసిక్ సర్జరీ) ద్వారా చాతిపై చిన్నపాటి కోతతో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 28న శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించగా రోగి పూర్తిగా కోలుకోని మంగళవారం రోజున డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.టీ.వీ.ఎస్ అండ్ మిక్స్ సర్జన్ డాక్టర్ సంతోష్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాలకే పరిమితమైన మరియు దేశవ్యాప్తంగా అతికొద్ది మంది మాత్రమే నిర్వహించగలిగిన మిక్స్ టెక్నిక్ ద్వారా సి ఏ బి జి కరీంనగర్ లాంటి రెండవ తరగతి పట్టణాలలో కూడా అపోలో రీచ్ హాస్పిటల్ వారు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ గుండె వైద్యానికి సంబంధించి ఉత్తర తెలంగాణలో అగ్రగామి అయిన అపోలో రిచ్ హాస్పిటల్ కాలం మరియు సాంకేతికతతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు అత్యున్నత వైద్య విధానాలు మరియు రోగికి ఆర్థికంగా అందుబాటులోకి ఉంచడం జరుగుతుందని తెలియజేసినారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## -కిష్టంపేట సర్పంచ్ సార్ల పద్మ రమేష్



తాండూర్ : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని కిష్టంపేట్ గ్రామపంచాయితీలో ప్రారంభమైన ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణను సర్పంచ్ సార్ల పద్మా రమేష్లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల మహిళలకు ప్రతినెల 2500 రూపాయల ఆర్థిక సహాయం ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా సంవత్సరానికి 15000 రూపాయలు ,వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు అందిస్తామని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రతినెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,చేయూత పథకం ద్వారా నెలకు 4000 రూపాయలు మరియు దివ్యాంగులకు 6000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారన్నారు. ప్రజా పాలన అప్లికేషన్లకు చివరి తేదీ అంటూ లేదని గ్రామసభలు అయిపోయిన తర్వాత స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అప్లికేషన్ ఫామ్స్ ఇవ్వవచ్చని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దామయ్య, కోఆప్షన్ మెంబర్ సత్యనారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా,సిరంగి శంకర్,కామని శ్రీనివాస్,సాలిగామ మల్లేష్, మురలీ ధర్ రావు,కాంగ్రెస్ యువనాయకులు మైదం అనిల్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స

కరీంనగర్: ఉత్తర తెలంగాణలో ప్రధాన పట్టణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో రీచ్ హాస్పిటల్ మరొకసారి అరుదైన శస్త్ర చికిత్సలకు వేదికగా మారింది.

వివరాలలోకి వెళితే మల్యాల మండలానికి చెందిన పోచంపల్లి రాజ మల్లయ్య అనబడే 68 సంవత్సరాల వృద్ధుడు గత కొంతకాలంగా చాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్న సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్లోని కార్డియో తురాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ దంగేటి గారిని సంప్రదించగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తన గుండెలోని ప్రధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడం జరిగిందని పి.టి.సి.ఏ మరియు స్టెంటింగ్ ద్వారా ఫలితాలు అంతగా ఆశాజనకంగా ఉండవని ఓపెన్ హార్ట్ సర్జరీ అనగా సి.ఏ.బి.జి. సిఫార్సు చేయడం జరిగింది. రోగి యొక్క వయస్సు దృష్టియా మొదట కుటుంబ సభ్యులు సి.ఏ.బి.జి లాంటి పెద్ద సర్జరీలకు మరియు రోగి యొక్క చాతిని పూర్తిగా కత్తిరించి, తెరిచి గుండెపై నిర్వహించే బైపాస్ గ్రాఫ్టింగ్ కు గల కొన్ని అనివార్యమైన దుష్పరిణామాలు వైద్య పరంగా ఉన్న ఎడల రోగికి కుటుంబ సభ్యులు సుముఖత ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించడానికి తెలుపలేదు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ దంగేటి గారు మిక్స్ (మినిమల్ ఇన్వాసివ్ కార్డుయోతురాసిక్ సర్జరీ) ద్వారా చాతిపై చిన్నపాటి కోతతో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 28న శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించగా రోగి పూర్తిగా కోలుకోని మంగళవారం రోజున డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.టీ.వీ.ఎస్ అండ్ మిక్స్ సర్జన్ డాక్టర్ సంతోష్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాలకే పరిమితమైన మరియు దేశవ్యాప్తంగా అతికొద్ది మంది మాత్రమే నిర్వహించగలిగిన మిక్స్ టెక్నిక్ ద్వారా సి ఏ బి జి కరీంనగర్ లాంటి రెండవ తరగతి పట్టణాలలో కూడా అపోలో రీచ్ హాస్పిటల్ వారు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ గుండె వైద్యానికి సంబంధించి ఉత్తర తెలంగాణలో అగ్రగామి అయిన అపోలో రిచ్ హాస్పిటల్ కాలం మరియు సాంకేతికతతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు అత్యున్నత వైద్య విధానాలు మరియు రోగికి ఆర్థికంగా అందుబాటులోకి ఉంచడం జరుగుతుందని తెలియజేసినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలను అమలు చేస్తుంది



కమాన్ పూర్ డిసెంబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరుస్తుందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. జూలపల్లి గ్రామంలో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం కాగా గ్రామ ప్రజలకు వివిధ దరఖాస్తులను కాంగ్రెస్ నాయకులు వైనాల రాజు ఈ సందర్భంగా బోనాల రాజు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని దీనిలో భాగంగా గృహజ్యోతి అభయాసం ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు ఎంపీటీసీ శివ శంకరయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనవేన సదానందం మాతంగి సదానందం బండి శంకర్ ఇరుగురాల కుమార్ మోత్కూరి కుమార్ బండి మల్లేష్ మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఖమ్మం లో నాగ సాధువు

ఖమ్మం: పుణ్య కాశీ ప్రాంతాల్లో సంచరించే నాగ సాధువు ఖమ్మం కు వచ్చారు. పర్యటనలో భాగంగా నగరానికి వచ్చిన సాధువును దర్శించేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. భారతీయ జనతాపార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజార్ నరసింహ స్వామి దేవాలయం నుంచి ఖిల్లా బజార్, రిక్కాబజార్, ప్రభాత్ టాకీస్ రోడ్ మీదుగా రామాలయం వరకు శ్రీరామచంద్రుని బాలాక్షితలను ఊరేగించి రాముల వారి దేవాలయం లో అందించారు. రామాలయ ప్రతిష్ట రోజున ఇంటింటా దీపాలను వెలిగించాలని నాగ సాధువు కోరారు.. 500 సంవత్సరాలలో మన పూర్వీకులకు దక్కని సువర్ణ అవకాశం శ్రీ రామ చంద్రుని ప్రతిష్ట చూసే అదృష్టం మనకు దక్కినదని అన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: పల్లా



జనగామ, : ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు మధ్యవర్తులు లేకుండా అందేలా చూడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలోని 22వార్డ్ లో ప్రభుత్వ పట్టణ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు.. ఈ సందర్భంగా స్థానిక పట్టణ నాయకులతో ఎమ్మెల్యే పల్లా కలియ తిరుగుతూ అధికారులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

# అదనపు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉన్నతాధికారులు



**నాగర్ కర్నూల్ జనవరి 02 :** అదనపు కలెక్టర్ కె. సీతారామారావు కు మంగళవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు చాంబర్ లో ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందజేసి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగస్థులు కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం కోసం వేగవంతమైన పనులు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. అన్ని శాఖల లోని అధికారులు తమ పరిధిలోకి వచ్చే అంశాలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రశేఖర్, అర్ డీ ఓ లు రామ్ రెడ్డి, శ్రీనివాస్ సూపరింటెండెంట్ లు కార్తీక్, జాకీర్ ఆలీ, కలెక్టర్ సీసీ ఖాజ, టెక్నికల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఫలాలు

## డిసిసి ప్రధాన కార్యదర్శి నూర నమ్మయ్య



కమాన్ పూర్ : అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఫలాలను అందజేయడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిడి నగర్ సర్పంచ్ నూర సమ్మయ్య అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం కన్నాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ప్రజాపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను జిల్లా ప్రధాన కార్యదర్శి సురా సమ్మయ్య రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పరిశీలించారు. ప్రజా పరిపాలన ప్రారంభ కార్యక్రమంలో కన్నాల గ్రామం లో ఏర్పాటుచేసిన భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయ హస్తం పథకం కింద గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి,గృహజ్యోతి, చేయూత సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల ప్రజలు అందరూ సద్వినియో గం చేసుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ గొసియా బేగం . ఆరుకల సతీష్ . కాంగ్రెస్ పార్టీ కన్నాల గ్రామ అధ్యక్షుడు భూత గద్దల రమేష్ . షేక్ ఖదీర్ . షేక్ సల్మాన్ . మొహమ్మద్ అరిఫ్. బబ్లూ. సాయి. పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీల్లో సమరం...

కరీంనగర్, : జమ్మికుంట, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీల్లో సొంత పార్టీ నేతలే తిరుగుబాటు జెండా ఎగురవేశారు. రాష్ట్రంలో అధికారం మారడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి సిద్ధమవుతున్నారు. పలు మున్సిపాలిటీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పలు చోట్ల రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో ముసలం పుట్టింది. మొత్తం 30 మంది కౌన్సిలర్లలో చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టేందుకు 21 మంది కౌన్సిలర్లు సంతకాలు చేశారు. అధికారులకు అవిశ్వాసం నోటీసు ఇచ్చిన తరువాత ఓ హోటల్ దగ్గర చైర్మన్, కౌన్సిలర్ల మధ్య గొడవ జరిగింది. మరోవైపు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రేసులో పొనగంటి మల్లయ్య ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మహబూబ్ నగర్‌లోనూ సేమ్ సీన్ కనిపిస్తోంది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అసమ్మతి కలకలం రేపుతోంది. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు జెండా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. మొత్తం 49 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే 41 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాస తీర్మానానికి దాదాపు 15 మంది కౌన్సిలర్లు సిద్ధమైనట్లు తెలిసింది. వీరంతా రహస్య సమావేశాలను సైతం నిర్వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు కూడగట్టే అంశంపై సమాలోచనలు చేస్తున్నారు. అవిశ్వాస తీర్మానాలపై కాంగ్రెస్ పార్టీ అచితూచి అడుగులు వేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మాత్రం అవిశ్వాస ప్రక్రియ ద్వారా అధికార కాంగ్రెస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

## నేటినుంచి మరోమారు ప్రజల్లోకి భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో మూడు జిల్లాల్లో పర్యటన

అమరావతి, : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మరోసారి ప్రజల్లోకి వెళ్లనున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి జైలులో పెట్టినప్పుడు 'నిజం గెలవాలి' పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. దీంతో మంచి స్పందన లభించింది. ఇప్పుడు మరోమారు బుధవారం నుంచి మూడు రోజులపాటు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతోనే పర్యటనలు కొనసాగనున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో భువనేశ్వరి పర్యటన కొనసాగనుంది. బుధవారం విజయనగరం జిల్లాలో,ఈనెల నాలుగన శ్రీకాకుళం జిల్లాలో, ఐదున విశాఖ జిల్లాలో భువనేశ్వరి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్థాపానికి గురై చనిపోయిన కుటుంబాలను పరామర్శించనున్నారు. ఇప్పటికే ఒకసారి వెళ్లి కొన్ని కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించిన విషయం తెలిసిందే. కాగా.. అక్రమంగా అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడు విడుదల కోసం సతీమణి భువనేశ్వరి చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. చంద్రబాబు అరెస్ట్ నుంచి రాజమండ్రిలోనే ఉంటూ ప్రజలతో మమేకమ య్యారు. చంద్రబాబు విడుదల కోసం చేపట్టిన కార్యక్రమాల్లో భువనేశ్వరి చురుగ్గా పాల్గొన్నారు. ప్రజల్లోనే ఉంటూ..వారి సాదకబాధలనుకూడాఅడిగితెలుసుకున్నారు. అంతే కాకుండా చంద్రబాబు అరెస్ట్ సందర్భంగా మనస్థాపంతో చనిపోయిన వారి కుటుంబాలను కూడా భువనేశ్వరి పరామర్శించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.